



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 165 వెల : 4 శుక్రవారం 30 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా

# ఎందుకు ఆపారు

● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు ● యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు ● గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు ● ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు ● జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**మేడ్చల్,మే29:** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు

వివరాలు 2లో

## గద్దర్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్



## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,మే29:** అన్ని సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నా రు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు.

వివరాలు 2లో



## నాజోలికి వస్తే బాగుండదు..

### - బిఆర్ఎస్‌కు కవిత వార్నింగ్

**/హైదరాబాద్,మే29:** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు.

వివరాలు 2లో

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**/ఖమ్మం,మే29:** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూము లను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వా లని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికా రులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు

వివరాలు 2లో



## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**న్యూఢిల్లీ,మే29:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధ ర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో

వివరాలు 2లో

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**హైదరాబాద్,మే29:** నీచ రాజకీయా లు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన

వివరాలు 2లో

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి



**/హైదరాబాద్,మే29:** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు.

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాజోలికి వస్తే బాగుండదు..

(మొదటి పేజీ తరువాయి)

లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు."కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పు కుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తు న్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరిం చారు.

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీపీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ ప్రక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

# ప్రతికూల వాతావరణం

## - ప్రధాని సిక్కిం పర్యటన రద్దు

/న్యూఢిల్లీ,మే29: ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపిం



చారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు- ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు- రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ లో ప్రధాని పర్యటించ నున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయ వంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పాక్‌తో యుద్ధం అర్థంతరంగా ఎందుకు ఆపారు

(మొదటి పేజీ తరువాయి)

సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్థంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన



- ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
- ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
- ఉత్తమ నటిగా నివేదా థామస్
- ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
- అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్

/హైదరాబాద్,మే29: గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియ జేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోష మన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తమ చిత్రం - కల్కి, ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్, ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్, ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2), ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు), ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్), ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా), ఉత్తమ సంగీత దర్శకుడు - భీమ్స్ (రజాకార్), ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు, ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో), ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2), ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ), స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్), స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్), బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు), 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రక టించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వ లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమ స్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం

# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు

## జూన్ 8 చేప ప్రసాదం పంపిణీ- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు-ఈసారి లక్షన్నర చేపలు సిద్ధం



**హైదరాబాద్** ప్రతీ ఏటా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బత్తిని సోదరులు ఇచ్చే చేప ప్రసాదం ఓ పండుగలా జరుగుతుంది. భారీగా జనం ఈ చేప ప్రసాదం కోసం పోటీ పడుతుంటారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీన ఈ చేప ప్రసాదం పంపిణీ జరగనున్న వేళ అధికారులు ముందస్తు వ్యూహాలతో, తొక్కిసలాటకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లకు సిద్ధమైయ్యారు. 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు హైదరాబాద్ లో బత్తిని సోదరులు చేపప్రసాదం పంపిణీ చేస్తున్నారు. లక్షల మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ తెలిపింది. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. చేప ప్రసాదం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సర్వం సిద్ధంకాబోతోంది..

## మాదకద్రవ్య రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

**మెదక్, మే, 29,** ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి సారించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని, గంజాయి, మత్తు పదార్థాలు దరిచేరకుండా కళాశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యాధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు గురించి



తెలియజేసేలా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తున్నామన్నారు. నిరంతర తనిఖీలు నిర్వహించి గంజాయి మత్తు పదార్థాల రవాణాను అరికడుతున్నట్లు చెప్పారు. కార్యక్ర



మంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ రెవిన్యూ ,పోలీస్ సంబంధిత పాల్గొన్నారు

## కొండపర్తి గ్రామ పెద్ద చెరువు కట్టు కాలువ మరమ్మతు పనులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు గారు.

**హన్మకొండ జిల్లా....** ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామ పెద్ద చెరువు వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టు కాలువ మరమ్మతులు పనులు చేయించాలని గత కొద్ది రోజుల క్రితం నాయకులు, గ్రామస్తులు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారి దృష్టికి తీసుకురావడంతో ఇరిగేషన్ శాఖ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశాలు జారీ చేయగా నేడు



కట్టు కాలువ మరమ్మత్తు పనులను అధికారులు ప్రారంభించారు.....

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం



**హన్మకొండ జిల్లా...**కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి %ు% ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం%ు% వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్, ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీ కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, హనుమండ్ల యశస్విని రెడ్డి, భూక్యా మురళి నాయక్ గార్లతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...వర్ధన్నపేట నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు....

## రోడ్డు భద్రతను మెరుగుపరచడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు కలెక్టర్

### రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్, మే, 29,** సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి నెలవారి సమీక్ష. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రహదారి భద్రత ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ నేషనల్ హైవే ద్వారా చేపట్టే ప్రణాళికలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రమాదాలు నివారణ ప్రజలను రక్షించడంలో భాగంగాఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రహదారి ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అమలు



చేయాలన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు కఠినంగా అమలు చేస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తూ వాహన చోదకులు



నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

## గతంలో కంటే భిన్నంగా ఈ సీజన్లో సుమారు 25,000 వేల మెట్రిక్ టన్నుల అదనంగా ధాన్యం కొనుగోలు. కలెక్టర్

### జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు 2,85,446.960 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటివరకుకొనుగోలు 579.96 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేగంగా చెల్లింపు. ఈ సంవత్సరం రబీ సీజన్లో సంవత్సరంలో 68,588 మంది రైతులకు ప్రయోజనం 223 కేంద్రాల్లో కొనుగోలు పూర్తిచేసుకుని ముగించడం జరిగింది తుది దశలో కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరో వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి గతం కంటే వేగంగా రైతులకు చెల్లింపులు గురువారం హవేలీఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, మే, 29,** రబి సీజన్ కు ధాన్యం సేకరణ రికార్డు స్థాయిలో కొనుగోలు జరుగుతుందని గత సీజన్ లో ఈ రోజుతో పోలిస్తే ఈ రబీ సీజన్లో ఈ రోజు వరకు 25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేసి అతివేగంగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మెదక్ జిల్లాలో



ధాన్యం కొనుగోలు, గతంలో కంటే కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ, తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని మరో వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని అన్నారు. బూర్గుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుధి దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్నధాన్యాన్నికొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రబీ 2023-24 సీజన్లో ఈరోజు వరకు 2,60,381.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 448.18 కోట్లు చెల్లింపులు జరిగాయని 61,108 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. 2024 -2025 సంవత్సరం రబీ సీజన్లో



29-5-2025 వ తేదీ నాటికి జిల్లాలో2,85,446,960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 579.96. కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. 68,588 మంది రైతులకు లబ్ధి చేకూరింది అన్నారు. గత సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్లో25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని తెలిపారు. చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తరిస్తున్న కొవిడ్ మహమ్మారి..!

### ఆ రాష్ట్రంలో మరో రెండు కరోనా కేసులు..!




**జార?ండ్** కరోనా కేసులు పెరుగుతున్నాయి. గత రెండురోజుల్లో ఇద్దరికి వైరస్ సోకిందని అధికారులు పేర్కొన్నారు. దాంతో రాష్ట్రంలో కేసుల సంఖ్య మూడుకు చేరిందని తెలిపారు. రాంచీలో గత రెండు రోజుల్లో రెండు కొత్త కొవిడ్-19 కేసులు నమోదయ్యాయని.. దాంతో పాజిటివ్ రోగుల సంఖ్య మూడుకు చేరిందని రాంచీ సివిల్ సర్జన్ ప్రభాత్ కుమార్ పేర్కొన్నారు. ముంబయి వెళ్లి వచ్చిన ఓ వ్యక్తికి వైరస్ పాజిటివ్‌గా తేలడంతో జార?ండ్‌లో తొలి కేసు నమోదైంది. ఈ క్రమంలో అధికారులు కేసులు పెరుగకుండా అడ్వైజరీ చేశారు. ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, జ్వరం తదితర లక్షణాలు కనిపిస్తే మాస్కులు ధరించాలని సూచించింది. రద్దీ ఉండే ప్రాంతాల్లో అందరూ మాస్క్ ధరించాలని ప్రజలకు సూచించింది. ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తే ఇంట్లోనే ఉండాలని.. భౌతిక దూరం పాటించడం, మాస్క్ ధరించడం, పరిశుభ్రత పాటించాలని అధికారులు అడ్వైజరీలో కోరారు. అవసరమైనంత నీటిని తీసుకోవాలని.. శరీర ఉష్ణోగ్రత, ఆక్సిజన్ స్థాయిని పర్యవేక్షిస్తూ ఉండాలని.. వైద్యుడిని సంప్రదించాలని పరిపాలన సూచించింది. వైరస్ లేదంటే ఏదైనా బ్యాక్టీరియా సోకిందని తేలిస్తేనే తప్పా యాంటీబయాటిక్స్ వాడొద్దని చెప్పింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటే ఆక్సిజన్ స్థాయి 93శాతం.. అంతకంటే తక్కువ పడిపోకుండా చూడాలని.. ఐదురోజుల కంటే ఎక్కువ రోజులు జ్వరం, దగ్గు కనిపిస్తే వెంటనే వైద్యుడి సంప్రదించాలని సూచించారు. 60 ఏళ్లు పైబడిన వారు, గుండె జబ్బులు, మధుమేహం, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, క్షయ, దీర్ఘకాలిక ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు, ఊబకాయం, టీకాలు తీసుకోని వారంతా జాగ్రత్తలు తీసుకోవాలని అడ్వైజరీలో సూచించారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం భారత్‌లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కేరళతో పాటు ముంబయిలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వెయ్యికిపైగా యాక్టివ్ కేసులున్నాయి. ఇందులో అత్యధికంగా కేరళలో 430, మహారాష్ట్రలో 210, కర్నాటకలో 126, ఢిల్లీలో 104 యాక్టివ్ కేసున్నట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరం అన్న ఎమ్మెల్యే నాగరాజు గారు.

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం... పార్టీలకు అతీతంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్న ఎమ్మెల్యే నాగరాజు గారు..

**హన్మకొండ జిల్లా..** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు. నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి నివాస క్యాంప్ కార్యాలయం నందు హసన్పర్తి ప్రాంతానికి చెందిన జీర సదానందం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 1,36,000 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ ముఖ్య మంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్న ట్టుగా ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డికృష్ణారెడ్డి తో పాటు పాల్గొన్నారు..



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శశిథరూర్ కి నిజంగానే ఆ రెండు సంఘటనలు గుర్తు లేవా



**ఢిల్లీ:** ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో శశిథరూర్ వ్యవ హారశైలిపై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే! ఆయన రోజు రోజుకీ బీజేపీ నేతగా రూపాంతరం చెందు తున్నారనే కామెంట్లు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ఓ కీలక పరిణామం నెలకొంది.. దీంతో, ఆయన పార్టీ సహచరుడు ఉదిత్ రాజ్.. శశిథరూర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అవును... ఐదు దేశాల్లో పర్యటిస్తున్న అఖిలపక్ష ప్రతినిధి బృందానికి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నాయకత్వం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. పనామాలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. 2016లో నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్ ల సందర్భంగా భారత్ తొలిసారిగా పాకిస్థాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిందని అన్నట్లు వార్తలొచ్చాయి!దీంతో.. ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా స్పందించిన ఉదిత్ రాజ్... "డియర్ శశిథరూర్.. మిమ్మల్ని బీజేపీ సూపర్ అధికార ప్రతినిధిగా నియమించేలా మీరు ప్రధాని మోడీని ఒప్పించగలిగితే బాగుండేది.. మీరు భారత్ కు తిరిగి వచ్చేలోగానే మిమ్మల్ని విదేశాంగ మంత్రిగా ప్రకటించగలిగితే ఇంకా బాగుండేది అని అన్నారు.మోడీ ప్రధాని కాకముందు భారత్ ఆధీనరేఖను దాటిపోలేదని మీరు అన్నారు.. ఫలితంగా కాంగ్రెస్ భవ్యచరిత్రను అప్రతిష్టపాలు చేశారని ఉదిత్ రాజు ఫైరయ్యారు. 1965లో పాకిస్థాన్ లోని లాహోర్ సెక్టారులోని పలు ప్రాంతాల్లోకి భారత్ చొచ్చుకుపోయింది.. ఇక, 1971లో పాకిస్థాన్ ను భారత్ రెండుగా విడగొట్టింది అని గుర్తుచేశారు.ఇదే సమయంలో.. కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉండగా అనేక సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించారని.. అయితే, ఆ విజయాల నుంచి రాజకీయ ప్రయోజనం పొందేందుకు అప్పట్లో డప్పు వాయించుకోలేదని ఉదిత్ రాజ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. దీంతో... విదేశాల నుంచి వచ్చిన తర్వాత శశిథరూర్ అధికారికంగా తీసుకోబోయే నెక్స్ట్ నిర్ణయంపై ఆసక్తి నెలకొంది!

## ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం నలుగురు నిందితులకు షాక్



**విజయవాడ :**ఏపీలో గత వైసీపీ హయాంలో జరిగిందని ఆరోపిస్తున్న మద్యం కుంభకోణంలో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో సీఐడీ పలువురు కీలక నిందితుల్ని అరెస్టు చేయడంతో పాటు జైలుకు కూడా పంపింది. త్వరలో మరికొన్ని పెద్ద తలకాయల్ని సైతం అరెస్టు చేయొచ్చంటూ ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టు.. ఇప్పటికే అరెస్టు చేసిన నలుగురు నిందితులకు షాకిచ్చింది.మద్యం స్కాంలో సీఐడీ అరెస్టు చేసిన నలుగురు కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పను కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. ఇప్పటికే పోలీసుల విచారణలో వీరు నోరు విప్పకపోవడం, కొన్ని వివరాలు మాత్రమే బయటపెట్టిన నేపథ్యంలో వీరికి ప్రత్యేకంగా విచారించేందుకు వీలుగా రెండు రోజుల పాటు కస్టడీకి అప్పగిస్తూ ఏసీబీ కోర్టు నిర్ణయం తీసుకుంది.రేపటి నుంచి రెండు రోజుల పాటు సీఐడీ అధికారులు మద్యం స్కాంలో ఏం జరిగిందనే విషయాన్ని రాజ్ కెసిరెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పను అదుపులోకి తీసుకుని ప్రశ్నించనున్నారు. వీరంతా ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండ్ పై ఉన్నారు. వీరిని రేపు ఉదయం అదుపులోకి తీసుకుని సీఐడీ అధికారులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ విచారణ జరిపేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే లాయర్ల సమక్షంలోనే వీరిని విచారించాలని సీఐడీ అధికారులకు షరతు పెట్టింది.మరోవైపు లిక్కర్ స్కాంలో డబ్బు అంతిమంగా ఎవరి చేతుల్లోకి వెళ్లిందన్న విషయాన్ని ఇప్పటివరకూ సీఐడీ రాబట్టలేకపోయింది. డిస్టిలరీల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని మిథున్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి వంటి నిందితులు అప్పటి వైసీపీ ప్రభుత్వం పెద్దలకు చేరవేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పోలీసుల విచారణలో వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా సీఐడీ ఈ నిర్ణయానికి వచ్చింది. అయితే ఈ ఆరోపణల్ని ఆధారాలతో సహా నిరూపించేందుకు ఇప్పుడు నిందితుల్ని కస్టడీలోకి తీసుకోనుంది.

## వంశీకి హైకోర్టు లో బిగ్ రిలీఫ్ కీలక ఆదేశాలు




**కృష్ణాజిల్లా:**వల్లభనేని వంశీకి హైకోర్టులో రిలీఫ్ దక్కింది. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో అక్రమ మైనింగ్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేసిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అదే విధంగా వంశీ తనకు మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రి లో సరైన సౌకర్యాలు లేవని కోర్టుకు నివేదించారు. దీంతో, వంశీకి మెరుగైన చికిత్స అందించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కృష్ణాజిల్లా పరిధిలో అక్రమ మైనింగ్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. గతంలోనే ఈ పిటీషన్ పైన విచారణ చేసిన న్యాయ స్థానం ఈ రోజుకు వాయిదా వేసింది. పీటీ వారెంట్ అమలును నిలుపుదల చేస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులనూ ఈ రోజు వరకు పొడిగించింది. కాగా, ఈ రోజు విచారణ తరువాత వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు అయినా.. వంశీ బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఇతర కేసుల్లో వంశీ రిమాండ్ లో ఉన్నారు. బాపులపాడు నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీ పోలీసు కస్టడీ ఎదుర్కొన్నారు. కాగా, వంశీకి చికిత్స విషయంలోనూ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది.కొంత కాలంగా వంశీ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. పలు మార్లు విజయవాడ ఆస్పత్రిలో వంశీ కి చికిత్స అందించారు. తాజాగా గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వంశీకి చికిత్స చేసారు. అక్కడ పరీక్షలు నిర్వహించారు. న్యూరాలజీ, పల్మనాలజీ సమస్యలతో వంశీ బాధ పడుతున్నట్లు గుర్తించి మందులు ఇచ్చారు. కాగా, చేయాల్సిన పరీక్షల గురించి వైద్యులు వివరించారు. కాగా, హైకోర్టులో వంశీ తన అనారోగ్య కారణాలను వివరిస్తూ.. ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్సకు అనుమతి ఇవ్వాలని కోర్టను కోరారు. ఈ మేరకు పిటీషన్ దాఖలు చేయగా.. కోర్టు విచారణ చేసింది. ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స సరిగ్గా లేదని కోర్టుకు నివేదించారు. దీంతో, వంశీకి ఎక్కడ చికిత్స అందిస్తారో చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ఆదేశించింది. కోర్టుకు నివేదించిన తరువాత వంశీని చికిత్స కోసం తరలించే అవకాశం ఉంది.

## ఏపీలో ఇక రేషన్ ఇచ్చే తేదీలు, టైమింగ్స్ ఇవే



**అమరావతి:**ఏపీలో రేషన్ పంపిణీ విధానంలో జూన్ నుంచి కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా కొన్ని నిర్ణయాలు తీసుకుంది. వీటి ప్రకారం ఇకపై ప్రస్తుతం రేషన్ పంపిణీ చేస్తున్న వాహనాలు అదృశ్యం కాబోతున్నాయి. వీటి స్థానంలో తిరిగి రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీ చేయబోతున్నారు. ఇలా రేషన్ ఎప్పుడు పంపిణీ చేస్తారు, సమయాలు ఏంటన్న దానిపై ప్రభుత్వ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి.రేషన్ పంపిణీని ఇకపై సీరియస్ గా తీసుకుంటున్న ప్రభుత్వం వీటి కోసం రేషన్ షాపులు తెరిచి ఉంచే తేదీలు, సమయాల్ని కూడా ప్రకటించింది. వీటి ప్రకారమే జూన్ నెల నుంచి బియ్యం కార్డు దారులు సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తేదీ దాటిపోతే సరుకులు తీసుకోవడం కష్టమవుతుంది. దీంతో రేషన్ కార్డు దారులు కొత్తగా రేషన్ షాపుల్లో రేషన్ ఇవ్వబోయే తేదీలు, సమయాల్ని గుర్తుపెట్టుకోవాల్సి ఉంటుంది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో జూన్ 1 నుంచి 15వ తేదీ వరకూ రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాదు ఈ రోజుల్లో రేషన్ పంపిణీ చేసే సమయాల్ని కూడా వెల్లడించింది. దీని ప్రకారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ రేషన్ పంపిణీ చేయబోతున్నారు. కాబట్టి ఈ తేదీల్లో, ఈ సమయాల్లో మాత్రమే రేషన్ పంపిణీ ఉండబోతోంది.ఇప్పటివరకూ రేషన్ వాహనాల్లో రేషన్ ఇచ్చేవారు. ఇప్పుడు రేషన్ షాపుల్లోనే ఇస్తారు కాబట్టి వాటి తేదీలు, సమయాలను గుర్తుపెట్టుకుని వెళ్లాల్సి తీసుకోవాల్సి ఉంటుంది.

# దేశ ప్రజలు అదే కోరుకుంటున్నారు రాజ్ నాథ్ సింగ్ జీ

**ఢిల్లీ:** భారతదేశంపై పాకిస్థాన్ ఉగ్రదాడులకు పాల్పడానికి ఒక సులువైన మార్గంగా పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ఉపయోగపడుతున్న సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పీఓకే లోని ఉగ్రశిబిరాలను నేలమట్టం చేశారు. ఈ నేపథ్యంలో పీఓకేలో ఉన్న ప్రజానికం గురించి రాజ్ నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... పీఓకేలో ఉన్న ప్రజలపై రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. పీఓకే ప్రజలు ప్రస్తుతానికి భౌగోళికంగా విడిపోయినా రాజకీయంగా ఏదో ఒకరోజు భారత్ లో ఏకమవుతారని.. ఆ రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు. ఈ సందర్భంగా.. పీవోకే దానంతట అదే భారత్ లోకి తిరిగి వస్తుందని రాజ్ నాథ్ వ్యాఖ్యానించారు.దీంతో.. ఇదే కదా జీ ప్రతీ భారతీయుడూ కోరుకుంటున్నది అనే కామెంట్లు నెట్టింట దర్శనమిస్తున్నాయి. ఇదే సమయంలో.. పీఓకే లో ఉన్న ప్రజలకు భారత్ తో



దృఢమైన సంబంధాలున్నాయని.. అక్కడున్న కొంతమంది మాత్రమే తప్పుదారి పట్టారని.. గ్రేట్ ఇండియానే మా సంకల్పమని.. మనకు శక్తితో పాటు సంయమనం కూడా ముఖ్యమని అన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన దేశీయంగా అభివృద్ధి చెందిన వ్యవస్థలు ప్రపంచం మొత్తాన్ని షాక్ కి గురిచేశాయని చెప్పిన రాజ్ నాథ్ సింగ్.. శత్రుకవచాన్ని దాటుకొని వెళ్లగలమని నిరూపించామని అన్నారు. ఈ క్రమంలో.. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశభద్రతకు మేకిన్ ఇండియా ముఖ్యమని ప్రూవ్ అయ్యిందని మంత్రి వెల్లడించారు.మనం ఏమైనా చేయగలమని అయితే.. మనకు బలం, నిగ్రహం మధ్య సమన్వయం తెలుసనే విషయాన్ని ప్రపంచానికి చూపించామని అన్నారు. ఏది ఏమైనా.. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్ద ఖర్చేం కాదు కానీ.. దానివల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం పాకిస్థాన్ కు ఇప్పుడు అర్థమైందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.కాగా... ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని ఇటీవల రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో.. పాక్ చర్యలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని, తేడా వస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# పాక్ లో అణుపరీక్షల వార్షికోత్సవ ర్యాలీ ప్రపంచానికి కీలక సందేశం



**ఢిల్లీ:** భారత్ ఎన్నిసార్లు నెత్తీనోరూ మొత్తుకుని చెప్పినా కొన్ని ప్రపంచ దేశాలు అర్థం చేసుకుంటుండగా.. ట్రంప్ లాంటి కొంతమంది చెవులుండి వినలేని దేశాధినేతలు మాత్రం వాటిని పరిగణలోకి తీసుకోవడం లేదు! ప్రస్తుతం భారత్ నుంచి అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ ఇదే పనిలో ఉంది. ఈ సమయంలో పాకిస్థాన్ లో ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది.అవును... పాకిస్థాన్ లో ఉగ్రవాదులు అంతర్భాగమనే విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని భారత్ నిత్యం చెబుతోంది. పాకిస్థాన్ సైన్యాన్ని, ఉగ్రవాదులను వేరు వేరుగా చూడవద్దని మొత్తుకుంటుంది! ఈ సమయంలో పాకిస్థాన్ లో నిర్వహించిన ర్యాలీలో లష్కరే తోయిబా ఉగ్రవాది, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్ మైండ్ సైఫుల్లా కసూరీ ప్రత్యక్షమయ్యాడు.పాక్ అణు పరీక్షల వార్షికోత్సవం సందర్భంగా పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. లాహోర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాత్ తో కలిసి ఆ ఉగ్రవాది వేదిక పంచుకోవడం గమనార్హం. పైగా ఈ ర్యాలీలో భారత వ్యతిరేక నినాదాలూ చేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన సైఫుల్లా కసూరీ... తనను పహల్గాం ఉగ్రదాడికి మాస్టర్ మైండ్ గా నిందించడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చాలా ఫేమస్ అయ్యానని వ్యాఖ్యానించాడు. ఆపరేషన్ సిందూర్ దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్ లోని అల్హాబాద్ లో పలు నిర్మాణాలు చేపడతానని చెప్పుకొచ్చాడు.ఈ విధంగా సుమారు 20 నిమిషాలపాటు సాగిన అతడి ప్రసంగం మొత్తం భారత్ పై విషం చిమ్మడానికే కేటాయించాడు. ఇదే ర్యాలీలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ కుమారుడు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాల్గొన్నాడు. అతడు కూడా భారత వ్యతిరేకతను పెంచేలా ప్రసగించాడు.కాగా... పాకిస్థాన్ లో అధికారికంగా లష్కరే తోయిబా పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే! ఇది కేవలం ప్రపంచాన్ని వంచించడానికి చేసిన ప్రకటన మాత్రమే! ఈ నేపథ్యంలో పీఎంఎంఎల్ ముసుగులో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ అధినేత హఫీజ్ సయీద్ ను ఇప్పటికే ఐక్యరాజ్యసమితి ఉగ్రవాదిగా ప్రకటించింది.

# 'అర్థమైందా రాజా రెడ్ బుక్ తో లోకేష్ మాస్ స్పీచ్ పీక్స్

**అమరావతి:**ఏపీ రాజకీయాల్లో 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచీ రెడ్ బుక్ అనేది ఫుల్ హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఇక ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఈ అంశం అత్యంత హాట్ టాపిక్ గా మారింది. ఈ సమయంలో.. కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై మరోసారి రెడ్ బుక్ పై నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు.అవును... మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్. ఈ సందర్భంగా.. తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప.. ఒంటిమిట్ట, అమీన్ పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. ఈ పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది అంటూ మహానాడు బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు.ఈ సందర్భంగా... 2024లో 94 శాతం స్ట్రైక్ రేట్ తో మాస్ విక్టరీని చూసి, చరిత్రను తిరగరాశామని చెప్పిన లోకేష్.. ఇది




టీడీపీ కార్యకర్తల నాటు దెబ్బ అని అన్నారు. మన జెండా పీకేస్తామని, పార్టీ లేకుండా చేస్తామని చెప్పినవారే అడ్రస్ లేకుండా పోయారని.. వైనాట్ 175 అన్నవారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని అన్నారు.ఏ తప్పూ చేయని చంద్రబాబును జైల్లో పెడితే.. జగన్ ను ప్రజలే తాడేపల్లి ప్యాలెస్ లో పెట్టి లాక్ చేశారని అన్నారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరని.. ట్రెండ్ సెట్ చేస్తారని.. అది సినిమా స్క్రీన్ అయినా, పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్ అంటూ.. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని.. అది ఒక ప్రభంజనం అని లోకేష్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే.. ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించి ప్రజల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టారో చట్టపరంగా వాళ్లపై యాక్షన్ తీసుకుంటానని తాను గతంలో చెప్పానని గుర్తు చేసిన లోకేష్.. నేడు ఎర్ర బుక్ కాదు కదా ఎర్ర రంగు చూస్తేనే వణికిపోయే పరిస్థితి వస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా పేర్లు చెప్పకుండానే కొన్ని కామెంట్లు చేశారు లోకేష్!ఇందులో భాగంగా... "ఎర్ర బుక్ అంటేనే ఒకడికి గుండె పోటు వచ్చి ంది.. ఎర్ర బుక్ అంటేనే ఒకడు బాత్ రూమ్ లో కాలు జారి చేయి విరగ్గొట్టుకున్నాడు.. ఇంకొకడు ఏమయ్యాడో మీ అం దరికీ తెలుసు.. అర్థమైందా రాజా.వేదికగా మాస్ స్పీచ్ ఇచ్చారు.

# 3 రోజుల్లో ఇండియాకు రావాలని ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం



**హైదరాబాద్:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో ఉన్న ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను మంజూరు చేయడమే కాకుండా, ఇండియాకు తిరిగి వచ్చేందుకు పాస్‌పోర్ట్‌ను కూడా మంజూరు చేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రభాకర్ రావును మూడు రోజుల్లోపు ఇండియాకు రావాలని ఆదేశించింది. అంతేకాకుండా, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం ఆదేశించింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం, మూడు రోజుల్లో ఇండియాకు వచ్చి దర్యాప్తునకు సహకరిస్తానని వెంటనే అండర్‌టేకింగ్ ఇవ్వాలని ఆదేశించింది. ప్రస్తుతానికి ప్రభాకర్ రావుపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది.గతంలో, ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ లభిస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, తెలంగాణ కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో, మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావు సవాల్ చేశారు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది.ఇదిలా ఉండగా, తనను రాజకీయ శరఫోన్ ట్యాపింగ్ కేసు: 3 రోజుల్లో ఇండియాకు రావాలని ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం!తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.

# విచారణ నుంచి తప్పుకొన్న ముగ్గురు జడ్జిలు చరిత్రలో తొలిసారి



**ఓబుళాపురం :**కొన్నిసార్లు న్యాయస్థానాల్లో విచారణకు వచ్చే కేసుల నుంచి న్యాయమూర్తులు తప్పుకోవడం సహజం. గతంలో విచారణ చేపట్టి ఉన్నా.. ఏదైనా వ్యక్తిగత కారణంగా ఉన్నా ఈ విధంగా చేస్తుంటారు. అయితే, ఒకే కేసులో ముగ్గురు న్యాయమూర్తులు విచారణ నుంచి తప్పుకొన్న అరుదైన సందర్భం తెలంగాణ హైకోర్టులో చోటుచేసుకుంది. ఇది చరిత్రలో తొలిసారిగా చెబుతున్నారు. అదికూడా సాదాసీదా కేసు విషయం కాకపోవడం గమనార్హం.తెలుగు రాష్ట్రాల్లో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు) ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్ (ఓఎంసీ) అక్రమ తవ్వకాల కేసు ఎంత సంచలనమో అందరికీ తెలిసిందే. దీంట్లో మే 6న ఓఎంసీ అధినేత, కర్ణాటక రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి సహా బీవీ శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, గాలి పీఏ మెఫజ్‌అలీఖాన్, గనుల శాఖ మాజీ ఉన్నతాధికారి వీడీ రాజగోపాల్ కు సీబీఐ కోర్టు శిక్షలు విధించింది. దీనిని సవాల్ చేస్తూ వారు హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. శిక్షలను సస్పెండ్ చేస్తూ.. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. గాలి జనార్దన్ రెడ్డి శిక్షను రద్దు చేయాలని అప్పీల్ చేశారు.ఈ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు జడ్జిలు జస్టిస్ కె.శరత్, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ నగేశ్ భీమపాక బుధవారం ఒకే రోజు విచారణ నుంచి వైదొలగారు.

సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పుపై నిందితులు అప్పీల్ దాఖలు చేయగా తొలుత ఈ నెల 21న జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు విచారణ చేపట్టారు. బెయిల్ కోసం అప్పీల్ చేయగా.. సీబీఐ వివరణ లేకుండా ఉత్తర్వులు ఇవ్వలేమంటూ విచారణను వాయిదా వేశారు. దీంతో బుధవారం జస్టిస్ కె.శరత్ బెంచ్ ముందుకు పిటిషన్లు విచారణకు వచ్చాయి. కానీ, కోర్టు ప్రారంభ సమయంలోనే ఈ కేసులను మరో న్యాయమూర్తి ముందు ఉంచాలని ఆయన రిజిస్ట్రీని ఆదేశించారు. తర్వాత జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ బెంచ్ ముందుకు వెళ్లాయి. కానీ, రాత్రి 7 గంటల సమయంలో.. మరో న్యాయమూర్తి ముందు ఉంచాలంటూ ఆయన తప్పుకొన్నారు. దీంతో న్యాయవాదులు.. సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం ముందు ప్రస్తావించారు. ఇద్దరు జడ్జిలు తప్పుకొన్న వైనాన్ని వివరించారు. అయితే.. జస్టిస్ నగేశ్ భీమపాక.. పిటిషన్ల ఫైళ్లను తెప్పించి పరిశీలించి.. ఇది ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసు అని.. తానూ వైదొలగుతున్నట్లు తెలిపారు.గాలి బెయిల్ కోసం మరో వారంముగ్గురు జడ్జిలు తప్పుకొన్న నేపథ్యంలో గాలి జనార్దన్ రెడ్డి సహా ఓఎంసీ కేసు నిందితులు బెయిల్ పిటిషన్ల విచారణకు మరో వారం రోజులు ఆగాల్సిన పరిస్థితి ఎదురైంది.

# కవితపై దాడి మొదలైంది కీలక పరిణామం చోటుచేసుకుంది

**అమరావతి:**తెలంగాణ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పై కామెంట్లతో కలకలం రేపుతున్న కవితపై దాడి మొదలైంది. బీఆర్ఎస్ నేతలే ఆమెపై ఎదరుదాడికి దిగుతుండడం గమనార్హం. పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఏకంగా పార్టీ అధినేత కుమార్తె, తోటి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, ఆమె తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రవీందర్ రావు వ్యాఖ్యలు వైరల్ కావడంతో బీఆర్ఎస్ లో అంతర్గత కలహాలు తీవ్రమయ్యాయని స్పష్టమవుతోంది, ముఖ్యంగా కవిత చర్యల పట్ల అసంతృప్తి పెరిగిందని తెలుస్తోంది."కవిత తీరు కరెక్ట్ కాదు. క్షమించరానిది" అని రవీందర్ రావు అన్నారు. ఆమె పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారని ఆయన ఆరోపించారు. తన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ, కవితకు ఎందుకంత "ఆవేశం" అని, సహనం ఎందుకు లేదని ప్రశ్నించారు, "కవితకు ఎందుకు అంత ఆవేశం? కొంచెమైనా ఓపిక ఉండాలి



కదా?" అని నిలదీశారు.రవీందర్ రావు ఆగ్రహానికి ప్రధాన కారణం, పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఇతర పనులతో బిజీగా ఉన్నప్పుడు కూడా కవిత కొన్ని విషయాలపై ఆత్రుత చూపడం. "లేఖ అంశంపై కేసీఆర్ మాట్లాడతారు కదా? ఎందుకంత తొందరపాటు?" అని రవీందర్ రావు ప్రశ్నించారు, కవిత తొందరపడి వ్యవహరించారని పరోక్షంగా సూచించారు.కేసీఆర్ ప్రస్తుత బాధ్యతలను ఆయన మరింత నొక్కిచెప్పారు, "కాళేశ్వరం నోటీసులపై చర్చిస్తూ ఆయన బిజీగా ఉన్నారని తెలియదా?" అని అన్నారు. దేవుడు వంటి కేసీఆర్ పై దాడి చేశారనే ఆరోపణ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తన దిగ్భ్రాంతిని, నిరాశను వ్యక్తం చేశారు. "దేవుడు లాంటి కేసీఆర్ పైనే దండెత్తుతారా?" అని ఆయన ధ్వజమెత్తారు. పార్టీలోని చాలా మంది మాజీ ముఖ్యమంత్రి పట్ల ఎంత గౌరవం, విధేయత కలిగి ఉన్నారో ఈ వ్యాఖ్యలు తెలియజేస్తాయి.రవీందర్ రావు కవితను బహిరంగంగా ఖండించడం, ఇటీవల జరిగిన ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ లో పెరుగుతున్న ఉద్రిక్తతలను సూచిస్తుంది. ఆయన తీవ్రమైన వ్యాఖ్యలు కవిత వైఖరి పట్ల స్పష్టమైన అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాయి. పార్టీ క్రమశిక్షణ, అంతర్గత సమాచార మార్పిడిపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ సంఘటన బీఆర్ఎస్ వర్గాలలో నాయకత్వం, ఐక్యత గురించి మరింత చర్చకు, పరిశీలనకు దారితీసే అవకాశం ఉంది.

# పాకిస్తాన్ టూర్ నుంచి రాగానే భయ్యా సన్నీ యాదవ్ అరెస్టు



**ఢిల్లీ:** బైక్ రైడింగ్ వీడియోలతో యూట్యూబ్‌లో లక్షల మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించుకున్న భయ్యా సన్నీ యాదవ్?కు ఊహించని షాక్ ఎదురైంది. పాకిస్తాన్ బైక్ టూర్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని భారత్‌కు తిరిగి వస్తున్నానని సన్నీ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేయగానే, చెన్నై ఎయిర్‌పోర్టులో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలపై నూతన్‌కల్ పీఎస్‌లో గతంలో నమోదైన కేసు ఆధారంగా ఈ అరెస్టు జరిగింది. యూట్యూబ్ ప్రపంచంలో ఈ ఘటన ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది.సజ్జనార్ ఫిర్యాదుతో కదిలిన చట్టంఈ కేసు వెనుక టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ చేసిన ఫిర్యాదు కీలకంగా మారింది. సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతాలో, భయ్యా సన్నీ యాదవ్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ (టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్) ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని, దీనివల్ల యువత తప్పుదోవ పడుతోందని ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సూర్యాపేట కమిషనరేట్‌లోని నూతన్‌కల్ పోలీస్ స్టేషన్‌లో సన్నీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఐటీ చట్టం కింద అరెస్టుపోలీసులు సన్నీ యాదవ్‌పై ఐటీ చట్టం(2000–2008)లోని 111(2), 318(4), 46, వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సెక్షన్లు ప్రధానంగా ఆన్‌లైన్ మోసాలు, బెట్టింగ్ కార్యకలాపాలు, డిజిటల్ మాధ్యమాల ద్వారా చట్టవిరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించడం వంటి నేరాలకు సంబంధించినవి. లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్న సన్నీ యాదవ్‌కు ఈ కేసులు పెద్ద చిక్కులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది.డబ్బు ఆశ.. ఆన్‌లైన్ బెట్టింగ్ మలుపు?బైక్ రైడింగ్ వీడియోలతో మంచి గుర్తింపు, ఆదాయం సంపాదిస్తున్న సన్నీ యాదవ్, మరింత వేగంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులతో చేతులు కలిపారని సజ్జనార్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే పోలీసులు విచారణ జరిపి ఆయనను అరెస్టు చేశారు. సన్నీ యాదవ్ అరెస్టుతో యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌లు తమ కంటెంట్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన ఆవశ్యకత మరోసారి స్పష్టమైంది.

# బీజేపీలోనూ కవిత మాటల మంటలు నిజమేనన్న రాజాసింగ్

**హైదరాబాద్:** కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీని కుదిపేస్తున్నాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం ఇదే మాట అనడం సంచలనమైంది. తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి. పార్టీ అధిష్ఠానానికి ఇబ్బందికరంగా మారాయి. బీఆర్ఎస్ నేత కవిత "పెద్ద ప్యాకేజీ వస్తే బీజేపీ నేతలు బీఆర్ఎస్‌తో కలిసిపోతారు" అని చేసిన ఆఫ్ ది రికార్డ్ వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నట్లు రాజాసింగ్ వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతున్నాయని ఆయన పేర్కొనడం గమనార్హం.–అభ్యర్థుల ఎంపికలో ఇతర పార్టీల జోక్యంపై అసంతృప్తి:"బీజేపీ అభ్యర్థులు ఎక్కడి నుంచి పోటీ చేయాలో ఇతర పార్టీ నేతలే నిర్ణయించారు. ఇదే కారణంగా గత ఎన్నికల్లో పార్టీకి నష్టం జరిగింది," అని రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాలను పణంగా పెట్టి ఇతర పార్టీలతో కుమ్మక్కవడం వల్లనే బీజేపీ అధికారంలోకి రాలేకపోతోందని ఆయన ఆరోపించారు.–నేతల కుమ్మక్కుతో పార్టీకి నష్టం:ప్రతి



ఎన్నికలో బీజేపీ నేతలు ఇతర పార్టీలతో కుమ్మక్కవడం వల్ల పార్టీకి తీవ్ర నష్టాలు జరుగుతున్నాయని రాజాసింగ్ మండిపడ్డారు. "ఈ కుట్రలే బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రధాన అడ్డంకిగా మారాయి," అని వ్యాఖ్యానించారు. పార్టీ నేతల లోపాలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారన్న భయంతోనే పార్టీ క్యాడర్ మౌనంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "ఇది పార్టీలో స్వేచ్ఛా భావానికి విఘాతం," అని అన్నారు.–'పాత స్క్రాబ్'ను తొలగించాలన్న డిమాండ్:"బీఆర్ఎస్ హయాంలోనూ, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ కొన్ని నేతలు అధికార పార్టీలకు తొత్తులుగా మారారు. పార్టీని బలోపేతం చేయాలంటే, అలాంటి పాత స్క్రాబ్‌ను తొలగించాల్సిందే" అని రాజాసింగ్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా కొందరు సీనియర్ నాయకులను ఉద్దేశించినవిగా భావిస్తున్నారు.–పార్టీ అధిష్ఠానం స్పందనపై ఉత్కంఠ: రాజాసింగ్ వ్యాఖ్యలు బీజేపీ రాష్ట్ర నేతలకు మింగుడు పడడం లేదు. ఇప్పటికే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కవిత వ్యాఖ్యలపై ఎవరూ స్పందించకూడదని స్పష్టమైన అల్టిమేటం ఇచ్చిన నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలపై పార్టీ కేంద్ర నాయకత్వం ఎలా స్పందిస్తుందో ఆసక్తికరంగా మారింది.రాజాసింగ్ వ్యాఖ్యలు బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తిని బహిర్గతం చేస్తున్నాయి. పబ్లిక్‌గా జరిగిన ఈ విమర్శలు పార్టీకి తలదన్నే ప్రశ్నల్ని రేపుతున్నాయి. భాజపా నేతలలో విభేదాలు ఇలా కొనసాగితే, రాష్ట్ర రాజకీయాలపై దీని ప్రభావం తప్పదనిపిస్తోంది.


# బాంబులతో కాదు.. 'కాంతి' చూపుతో చంపేస్తా ఇజ్రాయెల్ నయా ఆయుధం



**హైదరాబాద్:** ఇజ్రాయెల్ అంటే ఇజ్రాయెలే.. చుట్టూ శత్రువులున్నా.. నిత్యం ప్రమాదం పొంచి ఉన్నా.. దాదాపు 80 ఏళ్లుగా అజేయ శక్తిగా ఉందంటేనే దాని సత్తా ఏమిటో చెబుతోంది. అంతెందుకు?? 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన దాడి అనంతరం ఏడాదిన్నరకు పైగా నాలుగు వైపుల నుంచి ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధం అందరూ చూస్తున్నదే. ఈ క్రమంలోనే దాని ఐరన్ డోమ్ ప్రత్యేకత ఏమిటో అందరికీ అర్థమైంది.తాజాగా ఇజ్రాయెల్ 'కాంతి ఖడ్గం'ను బయటకు చూపించింది. యుద్ధంలోనూ ప్రయోగించి.. పదికిపైగా డ్రోన్లకు కూల్చివేసింది. ఇంతకూ ఏమిటీ కాంతి ఖడ్గం అంటే.. అదొక లేజర్ ఆయుధం.ఐరన్ బీమ్ వ్యవస్థలో తక్కువ శక్తిమంతమైన ఆయుధం వాడినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ సరికొత్త విధానంలో తక్కువ శక్తి లేజర్ బీమ్.. ఇంటర్ సెప్టర్ (శత్రువు ఆయుధాలను అడ్డుకునే)గా వినియోగించింది.హెజ్బొల్లా, హూతీలు, ఇరాన్, హమాస్.. ఇలా ఇజ్రాయెల్ ఏకకాలంలో నలుగురితో యుద్ధం చేస్తోంది. మరీ ముఖ్యంగా హెజ్బొల్లాల నుంచి డ్రోన్ల దాడి ముప్పు నెలకొంది. ఐరన్ డోమ్ తో క్షిపణులను అడ్డుకుంటున్న ఇజ్రాయెల్ కు.. ఇదొక తలనొప్పిగా మారింది. అందుకని.. లేజర్ కాంతి ఖడ్గాన్ని డెడ్ లైన్ కంటే ముందే చకచకా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చింది. కొద్ది నెలల్లో సైన్యానికి పూర్తిస్థాయిలో అందించనుంది. ఐరన్ బీమ్ గా పేర్కొంటున్న ఈ వ్యవస్థతో హెజ్బొల్లా డ్రోన్లను కూల్చివేసిన దృశ్యాలను ఇజ్రాయెల్ విడుదల చేసింది.మరో ఘనత ఏమంటే.. దీనిని ఇజ్రాయెల్ కు చెందిన రఫేల్ సంస్థ తయారు చేసింది. ప్రపంచంలో తొలిసారి అత్యంత శక్తిమంతమైన లేజర్ ను వినియోగించి.. యుద్ధాల్లో ఇంటర్ సెప్ట్ చేసిన తొలి దేశం ఇజ్రాయెల్ కావడం.ఇజ్రాయెల్ వద్ద మూడు రకాల లేజర్ ఆయుధాలు ఉన్నాయి. అవి..ఐరన్ బీమ్–ఎం, లైట్ బీమ్, నేవల్ ఐరన్ బీమ్. వీటిలో మొదటిదిభారీ వాహనాలపై అమర్చే శక్తిమంతమైన ఆయుధం. 50 కిలోవాట్ల శ్రేణి లేజర్ తో శత్రువుల ఆయుధాలను కూల్చేస్తుంది. తేలికపాటి వెర్షన్ గా భావించి లైట్ బీమ్‌ను చిన్న వాహనాలపై నుంచి ఉపయోగించవచ్చు. ఇది 10 కిలోవాట్ల శ్రేణి హైఎనర్జీ లేజర్ ఆయుధం. యూఏవీలు, డ్రోన్లపై ప్రభావంతంగా పనిచేస్తుంది. కిలోమీటర్ల దూరంలోని 10 లక్ష్యాలను కూల్చగలదు. ఇక యుద్ధ నౌకల నుంచి వినియోగించే నేవల్ ఐరన్ బీమ్ 100 కిలోవాట్ల హై ఎనర్జీ లేజర్‌ను వాడి యుద్ధ నౌకలను రక్షిస్తుంది.

# ఐటీ రంగంలో ప్రకంపనలు ఉద్యోగ కోతలకు కారణం అదేనా

**హైదరాబాద్:** ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో ఉద్యోగ కోతలు కొనసాగుతున్నాయి. ఇది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని నెలలుగా గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఐబీఎం వంటి పెద్ద పెద్ద బహుళజాతి కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తుండగా, స్టార్టప్‌లలో కూడా భారీగా లేఆఫ్‌లు జరుగుతున్నాయి. ఆర్థిక అనిశ్చితి, కంపెనీల ఆదాయాలు తగ్గడం, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు వినియోగం పెరగడంతో చాలా కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకుంటున్నాయి. దీంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రస్తుతం చాలా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.తాజా గణాంకాల ప్రకారం, పెద్ద టెక్ కంపెనీలు ఇప్పటికే 70,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించాయి. ఇది 2024 నుండి 2025లో కూడా కొనసాగుతున్న ఒక ట్రెండ్. కేవలం పెద్ద కంపెనీలే కాదు, భారతీయ స్టార్టప్‌లలోనూ దాదాపు 3,500 మందికి పైగా ఉద్యోగులు ఈ సంవత్సరం (2025) ఉద్యోగాలు కోల్పోయారు. ప్రముఖ లేఆఫ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ ప్రకారం, 2024లో 549 కంపెనీలలో 150,000 మందికి పైగా టెక్ ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. 2025లో ఇప్పటివరకు (మే మధ్య నాటికి) 130కి పైగా కంపెనీలలో 61,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయారు. ఈ సంఖ్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పరిస్థితి ఇంత 'హార్డ్'గా మారడానికి అనేక కారణాలున్నాయి:ఆర్థిక అనిశ్చితి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరత, ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లు వంటివి



కంపెనీలు ఖర్చులను తగ్గించుకోవడానికి కారణమవుతున్నాయి. ఆదాయ వృద్ధి లేకపోవడం చాలా కంపెనీలు ఆశించిన స్థాయిలో ఆదాయాలను పెంచుకోలేకపోతున్నాయి. లాభదాయకతను పెంచుకోవడానికి ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవడం ఒక మార్గంగా చూస్తున్నాయి.మరియు ఆటోమేషన్ కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ టెక్నాలజీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యంగా పునరావృ తమయ్యే తక్కువ నైపుణ్యం అవసరమయ్యే పనులను సుల భంగా చేయగలుగుతోంది. దీంతో డేటా ఎంట్రీ, క్వాలిటీ ఇన్‌సె ఎక్టర్లు, ఐటీ సపోర్ట్ వంటి ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంగా మారుతోంది. కొంతమంది నిపుణులైతే 40–50% వైట్–కాలర్ ఉద్యోగాలకుముప్పు అని హెచ్చరిస్తున్నారు. పునర్వ్యవస్థీకరణ కంపెనీలు తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలను చేపడుతున్నాయి. ఇందులో భాగంగా మధ్యస్థాయి మేనేజ్‌మెంట్ పొజిషన్లలో కూడా కోతలు ఉంటున్నాయి.భారతీయ మార్కెట్‌పై ప్రభావంభారతదేశంలో ఐటీ జాబ్ మార్కెట్ 2025లో 20% వరకు పెరిగే అవకాశం ఉందని కొన్ని నివేదికలు చెబుతున్నప్పటికీ, అది ప్రధానంగా మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్‌సెక్యూరిటీ వంటి ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. దాదాపు 40% మంది ఐటీ ఉద్యోగులకు మారుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అంటున్నారు. ఎంట్రీ–లెవల్ ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా ఉంది, ఒక ఉద్యోగానికి ఏడుగురు ఫ్రెషర్స్ పోటీపడుతున్న పరిస్థితి నెలకొంది. అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ తప్పనిసరిఈ సంక్లిష్ట పరిస్థితుల మధ్య, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి అప్‌స్కిల్లింగ్ (నైపుణ్యాలను పెంచుకోవడం), రీస్కిల్లింగ్ (కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం) తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం ఉద్యోగాలను తొలగి ంచడమే కాకుండా, డేటా సైన్స్, సృష్టిస్తోంది.

## మహానాడు వేళ కడపలో వైఎస్ రాజారెడ్డి శతజయంతి



**కడప:**దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శతజయంతి సందర్భంగా ఇవాళ ఆయనకు మనవరాలు, పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఘన నివాళులు అర్పించారు. కడప జిల్లా పులివెందులలో రాజారెడ్డి ఘాట్ కు వెళ్లిన షర్మిల.. అక్కడ తాతకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాత రాజారెడ్డిపై షర్మిల ప్రశంసల జల్లు కురిపించారు. తన తండ్రి వైఎస్సార్ ఆ స్థాయికి రావడానికి తాత రాజారెడ్డే కారణమన్నారు.రాజారెడ్డి అంటేనే ధైర్యం,సాహసం, పట్టుదల అని వైఎస్ షర్మిల తెలిపారు. సాహసానికి మారుపేరు రాజారెడ్డి అన్నారు. వైఎస్సార్ ను ప్రజా నాయకుడిగా రాజారెడ్డి తీర్చి దిద్దారని గుర్తుచేసుకున్నారు. వైఎస్సార్ లెజెండ్ అయ్యారంటే రాజారెడ్డి ఇచ్చిన ప్రోత్సాహమే అన్నారు. రాజారెడ్డి ఒక ప్రజా నాయకుడని, ప్రజా సమస్యలపై ఆయనకు ఎంతో చిత్త శుద్ధి ఉండేదని గుర్తుచేశారు. తాను దగ్గర నుంచి రాజారెడ్డిని చూశానన్నారు.గంటల తరబడి ప్రజల సమస్యలు వినే వారని, వాటిని పరిష్కారం అయ్యే వరకు నిద్ర పోయే వాడు కాదని షర్మిల తెలిపారు. ప్రజల కోసం ఎన్నో విద్యాసంస్థలు కట్టించాడన్నారు. ప్రజలకు ఆసుపత్రి కూడా కట్టించి ఇచ్చాడన్నారు. ప్రజల కోసం ఇంత చేసిన రాజారెడ్డి ప్రజా నాయకుడన్నారు.రాజారెడ్డి బిడ్డలను ఎంతో బాగా చూసుకున్నాడని, తన ఆడబిడ్డలను సైతం ఎంతో బాగా చూసుకున్నాడని షర్మిల గుర్తుచేసుకున్నారు. రాజారెడ్డి స్ఫూర్తి తమకు ,నేటి తరానికి ఎంతో ఆదర్శమన్నారు.మరోవైపు ఇవాళ వైఎస్ రాజారెడ్డి శత జయంతి కార్యక్రమాలకు మనవడు, మాజీ సీఎం వైఎస్ జగన్ దూరంగా ఉండిపోవడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.పులివెందులలో కుటుంబ సభ్యులతో కలిసి సోదరి షర్మిల ఘనంగా నివాళులు అర్పించినా..జగన్ మాత్రం ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండిపోయారు. తల్లిని, చెల్లినే కాదు తాత వారసత్వానికే దూరంగా ఉండిపోయారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఢిల్లీకి నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..




**న్యూఢిల్లీ, మే 29:** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకి తాకింది. ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామెల్, కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు (గురువారం) సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వీరు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను ఈ నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు.మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటులోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని.. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన తమకు అభ్యంతరం లేదని నలుగురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలి



**ఢిల్లీ:** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ గురించి వాస్తవాలు చెప్పాలని అనుకుంటే లేఖలు, లీకులు కాదని.. అందుకు అవసరమైన ఆధారాలు కవిత బయటపెట్టాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలని అన్నారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.దెయ్యాలు ఎవరో కవిత బయటపెట్టాలని.. దర్యాప్తు కోరాలని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని తమ నేతలు మొదటి నుంచి చెబుతునే ఉన్నారని గుర్తుచేశారు. ఈరోజు కవిత వ్యాఖ్యలు దాన్ని నిజం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి కవిత అవసరం లేదని.. తమకు సమర్థమైన నాయకత్వం ఉందని.. తమ పార్టీలోకి కొత్త వాళ్లు అవసరం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కవిత వ్యాఖ్యలతో కేసీఆర్ అసలు రంగు బయటపడింది: బీర్ల ఐలయ్యకవిత వ్యాఖ్యలతో కేసీఆర్ అసలు రంగు బయటపడిందని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలపాలని ఆయన చూసినట్లు బయటపడిందని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న ముసుగు తొలగిపోయిందని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి 8 సీట్లు రావడానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని చెప్పారు బీర్ల ఐలయ్య.కేసీఆర్ ఎందుకు బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారో కవిత బయట పెట్టాలని బీర్ల ఐలయ్య కోరారు. కేటీఆర్ బండారాన్ని కవిత బయట పెట్టిందని చెప్పుకొచ్చారు. పార్టీ నుంచి కవితను బయటకు పంపించడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. సొంత చెల్లిని చూసి ఓర్వలేని కేటీఆర్ తెలంగాణ ఆడబిడ్డలను ఎలా గౌరవిస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ దమ్ముంటే కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీతో డీల్‌పైన బీఆర్ఎస్ కార్యకర్తలకు సమాధానం చెప్పాలని కోరారు. కుటుంబాన్ని చక్కపెట్టుకోలేని కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడుతారా అని బీర్ల ఐలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారు




**హైదరాబాద్:** బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీపై విమర్శలు చేస్తున్నారని, ఇది ఏమాత్రం సబబు కాదని నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, బీజేపీ అధ్యక్షులు నరేంద్రచౌదరి, భిక్షపతియాదవ్, ప్రసాద్‌రాజు అన్నారు. గురువారం నిజాంపేట్ కార్పొరేషన్‌లో జైహింద్ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులందరినీ స్వాగతిస్తున్నామన్నారు.అయితే, ఇదే మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడనాకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కసారి కూడా రాలేదని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా నిజాంపేట్ కార్పొరేషన్‌కు రాడడం, అది కూడా జాతీయ జెండానుపట్టుకొని, తిరంగా యాత్రలో పాల్గొనడానికి రావడం స్వాగతిస్తున్నామన్నారు. కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు కొందరు వక్ర బుద్ధితో బీజేపీ ఆపరేషన్ సిందూర్ విజయాన్ని రాజకీయం చేస్తోందని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు బీజేపీపై విమర్శలు మాని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కులమతాలే రాజకీయ ఎజెండా !

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రరం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్రకులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్దత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికరాం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్ముంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం




అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటప పడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్ధికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.

# ఉనికి కోల్పోతున్న కమ్యూనిస్టులు



- బలమైన ప్రజా ఉద్యమాల నిర్వహణలో విఫలం
- కలసి నడవాలన్న ఆలోచనలకు దూరం

**న్యూఢిల్లీ,మే29:** దేశంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించిన లెఫ్ట్ పార్టీలు ఇప్పుడు చతికల పడ్డాయి. వాటికి ఎజెండా అన్నది లేకుండా పోయింది. బర్ధన్, సీతరాం ఏచూరి వంటి మహానేతలు అంతరించడంతో వారి స్థాయినేతలు కానరావడం లేదు. కమ్యూనిస్టులు అనే పదం కాలం చెల్లిందన్న రీతిలో రాజకీయాలు సాగుతున్నాయి. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కోల్పోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికా రాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి.ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు. ఇప్పటి నుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవుతూ వచ్చారు. ప్రజలను కలుపుకుని పోరాడాలన్న ఆకాంక్ష కమ్యూనిస్ట కార్యకర్తల్లోఉన్నా నేతలు ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్మూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగవు తోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోక పోవడం లేదు. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు చేయడం మానేశారు. ఆయా రాష్ట్రాల్లో పూర్తిగా అదృశ్యం అయిన లెఫ్ట్ పార్టీలు.. ఇతర పార్టీల తోక పట్టుకుని నడిచే ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించు కోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బలపడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. కానీ కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి అవకాశాలను వారే దెబ్బతీస్తున్నారు. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేర నప్పుడు కనీసం కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసు కోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొం టోంద నీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళ లు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు, మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాల్సి ఉంది. ఇందుకు కమ్యూనిస్టులు నిస్వార్థంగా అడుగులు వేయడం లేదు. అందుకే భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు,

# కార్పోరేట్ గుప్పిట్లో ఆర్థిక వ్యవస్థ




- కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
- మాంద్యం నుంచి బయటపడే మార్గమేది?

**న్యూఢిల్లీ,మే29:** మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోతోంది. తాజా అధ్యయనా మేరకు ధరాఘాతం పేదలను మరింత పేదలుగా మారుస్తోంది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. కొన్ని కార్పోరేట్ శక్తుల చేతుల్లోనే ఆర్థిక చట్రం ఇమిడి ఉంది. వారు చెప్పినట్లుగానే దేశీయ ఆర్థిక విధానాలు సాగుతున్నాయన్న విమర్శలు కూడా ఉన్నాయి. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా ఉండేలా విధానాలు రూపకల్పన చేస్తున్నారు. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్న విమర్శలు బలపడుతున్నా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ధరల పెరుగుదల తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తు న్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. దేశం నాలుగో అర్థిక శక్తిగా ఎదిగిందని చెప్పుకోవడం తప్ప ఎక్కడా దాని ఫలితం కానరావడం లేదు. డాలర్ మారకం రేటు అంతకంతకూ పెరుగుతోంది. పెట్టుబడుల వృద్ధిరేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు. చైనాలాంటి దేశాలు ఆర్థిక కట్టుబాట్లను అవలంబిస్తోంది. దేశంలోని అధికార పదువుల్లో ఉన్న వారి ఖర్చుల్లో కోత పెట్టారు. కానీ మనదేశంలో వారికే ఎక్కువ వెసలుబాట్లు ఉన్నాయి. అత్యధిక జీతాలు, భత్యాలు పొందుతున్న వారిలో వారే ముందు వరసలో ఉన్నారు. ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగు తుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహద పడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకు నేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమిం చాలి.

## అమరావతి టు అమెరికా విమానం ఎప్పుడంటే



**అమరావతి:**అమరావతి అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలని.. అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటేనే పెట్టుబడిదారులు ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరం అవుతాయని ఇటీవల ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమరావతి టు అమెరికా విమానం ఇష్యూ తెరపైకి వచ్చింది.అవును... దేశంలోనే అత్యద్భుతమైన రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో భారీ ఎత్తున ప్లాన్స్ వేస్తున్నారు. ఈ సమయంలో అమరావతిలో సుమారు 5,000 ఎకరాలతో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రతిపాదన కూడా ఉందని అంటున్నారు. ఈ సమయంలో.. అమరావతి టు న్యూయార్క్ (అమెరికా) కు విమానం అంశం తెరపైకి వచ్చింది.ఇందులో భాగంగా.. విజయవాడ నుంచి ఢిల్లీ, హైదరాబాద్, ముంబై, చెన్నై వెళ్లేవారిలో విదేశాలకు ఎంతమంది వెళ్తున్నారు.. అందులో అమెరికాకు వెళ్లేవారు ఎంతమంది ఉన్నారు అనే వివరాలు అధికారులు సేకరిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో 350 – 400మంది కెపాసిటీ ఉన్న సర్వీసు నడిపితే రోజూ ఆదరిస్తారా, ఈ మేరకు ఎయిర్ లైన్స్ సంస్థలు ముందుకు వస్తాయా అనే విషయంపై అధికారులు దృష్టిపెట్టారని అంటున్నారు.కాగా... ఇప్పటికే గన్నవరం (విజయవాడ)లో విమానాశ్రయం ఉన్నందున మళ్లీ అమరావతిలో మరో విమానాశ్రయం అవసరమా అనే చర్చ మొదలైందని అంటున్న వేళ.. దీనిపై మంత్రి నారాయణ ఇప్పటికే సమాధానం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. హైదరాబాద్ లో బేగంపేట విమానాశ్రయం ఉన్నా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మించిన విషయాన్ని ప్రస్తావించారు.హైదరాబాద్ లో బేగంపేట ఎయిర్ పోర్ట్ ఉన్నా అప్పట్లో చంద్రబాబు శంషాబాద్ లో మరొకటి నిర్మించేందుకు 5 వేల ఎకరాలు సేకరించారని.. ఈ ఎయిర్ పోర్ట్ లేకపోతే బేగంపేటలో ఇప్పుడు 10% విమానాలు కూడా దిగేందుకు అవకాశం ఉండేది కాదని.. చంద్రబాబు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలు తీసుకుంటారని వ్యాఖ్యానించారు.

## వరుస నష్టాలకు బ్రేక్.. 320 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్



**ఢిల్లీ:** గత రెండ్రోజులుగా ఎదురవుతున్న కాస్త బ్రేక్ పడింది. గురువారం దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలతో పాటు విదేశీ మదుపర్లు అమ్మకాలు కొనసాగి స్తుండడం, ప్రధాన షేర్లలో కొనుగోళ్లు దేశీయ సూచీలను నడిపించాయి. దీంతో వరుసగా నష్టాలను చవిచూస్తున్న సెన్సెక్స్, నిఫ్టీ ఈ రోజు లాభాలను ఆర్జించాయి బుధవారం ముగింపు (81, 312)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 250 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఉదయం కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. ఆ తర్వాత ప్రధాన షేర్లలో అమ్మకాలు మొదలు కావడంతో లాభాల బాట పట్టాయి. గురువారం సెన్సెక్స్ 81, 106 – 81,816 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 320 పాయింట్ల నష్టంతో 81, 633 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 81 పాయింట్ల లాభంతో 24, 833 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో అదానీ పోర్ట్స్, ఎటర్నల్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, ఆసియన్ పెయింట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 315 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 129 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.50గా ఉంది.

## మీరు ఖాతాదారులా అయితే 15 నిమిషాల్లో రూ.5 కోట్ల



**హైదరాబాద్:**దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు సంస్థ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్ల కోసం అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. సొంతంగా బిజినెస్ ఏర్పాటు చేసుకుని ఎదగాలని కోరుకునేవారికి ప్రోత్సాహం అందించేందుకు సహజ్' లోన్ పథకం ప్రారంభించింది. ఇకపై కస్టమర్లు నెలల తరబడి బ్యాంకు చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఈ పథకం కింద కేవలం 15 నిమిషాల్లోనే రూ.5 కోట్ల వరకూ రుణ సౌకర్యం పొందవచ్చు.15 నిమిషాల్లోనే రుణంచిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. సహజ్ ఇన్ వాయిస్ ఫైనాన్సింగ్ పథకం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఫైనాన్సింగ్ అవసరాలను వేగంగా తీరుస్తోంది. దరఖాస్తుదారులు ఈ పథకం కింద లోన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 15 నిమిషాలు పడుతుంది. ఆ వెంటనే ఎస్బీఐ డిజిటల్ పద్ధతిలో ఆమోదం తెలిపి రుణాన్ని మంజూరు చేస్తుంది.

కింద నమోదు చేసుకున్న వ్యాపార సంస్థలకు సహజ్' కింద రుణ ప్రయోజనాలు అందిస్తోంది. కేవలం 15 నిమిషాల్లో రిజిస్టర్డ్ ఇన్‌వాయిస్‌పై అర్హత కలిగిన కస్టమర్లు రూ.1 లక్ష వరకూ రుణాలు పొందుతారు. ప్రక్రియ పూర్తిగా డిజిటల్ మోడ్ లో ఉంటుంది. ఇంతకు ముందు నుంచి రుణం తీసుకోని లకు కూడా ఆర్థిక సహాయం అందుబాటులో ఉంటుంది.సహజ్ సౌకర్యాన్ని పొందడానికి వ్యాపార సంస్థకు ఏకైక యజమాని అయి ఉండాలి. అలాగే, కరెంట్ ఖాతా లెక్కలు సక్రమంగా ఉంటే సరిపోతుంది. ఇప్పటికే కస్టమర్లుగా ఉన్నవారు మొబైల్ యాప్ ద్వారా సహజ్ ప్రయోజనాన్ని పొందవచ్చు. సహజ్ సౌకర్యం కింద అందించే ఆర్థిక సహాయం స్వల్పకాలిక రుణం రూపంలో ఉంటుంది.

తక్కువ సమయంలోనే మూలధనం సమకూర్చడం సహజ్ పథకం లక్ష్యం. డిజిటల్ బ్యాంకింగ్, కస్టమర్ల సంఖ్యను పెంచుకునేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఈ పథకాన్ని తీసుకొచ్చింది.

## నేడు దేశంలో బంగారం, వెండి ధరలు ఇవీ



**హైదరాబాద్:** దేశంలో పసిడి ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు 10 గ్రాముల 24 క్యారెట్‌ల మేలిమి బంగారం ధర సుమారు రూ.10 మేర తగ్గి 97,620కు చేరుకుంది. 22 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం కూడా స్వల్పంగా తగ్గి 89,490కు చేరుకుంది. ఇక 18 క్యారెట్‌ల బంగారం కూడా స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం 10 గ్రాముల ధర రూ.73,220గా ఉంది. ఇక కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.100 మేర తగ్గి రూ 99,900కు చేరుకుంది.బంగారం ధరలు అధికంగా ఉండటంతో వినియోగదారుల అభిరుచి మారుతోందని కొందరు నగర వ్యాపారులు చెబుతున్నారు. నగల తయారీ కోసం సాధారణంగా వినియోగించే 22 క్యారెట్‌ల బంగారానికి బదులు వినియోగదారులు 18 క్యారెట్ల బంగారం వైపు మళ్లుతున్నట్లు చెబుతున్నారు. నగల అమ్మకాలు స్వల్పంగా పెరిగినా కూడా ఒక్కో వినియోగదారుడు కొనే సగటు బంగారం విలువ మాత్రం తగ్గిందని చెబుతున్నారు. మారుతున్న కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా తాము నగలు డిజైన్ చేస్తున్నట్టు కూడా కొందరు వ్యాపారులు తెలిపారు. బంగారం ధరల్లో తీవ్ర అస్థిరత నెలకొన్న నేపథ్యంలో అనేక మంది బంగారంపై పెట్టుబడులను వాయిదా వేసుకుంటున్నట్టు కూడా తెలిపారు.గతేడాది బంగారం ధరలు సుమారు 45 శాతం మేర పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ 25 శాతం మేర పెరుగుదల కనిపించింది. దీంతో, జనాలు పసిడి కొనుగోలుకు మొగ్గు చూపట్లేదు. ఇక బంగారం స్వచ్ఛతను క్యారెట్లలో కొలుస్తారన్న విషయం తెలిసిందే. 24 క్యారెట్ బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ బంగారంలో 91% బంగారం, మిగిలిన 9% రాగి, వెండి, జింక్ వంటి లోహాలు కలుస్తాయి. మోసాల బారిన పడకుండా ఉండేందుకు హాల్ మార్క్ ఉన్న బంగారు నగలను మాత్రమే కొనుగోలు చేయాలని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

# చలికి గడ్డకట్టి భారతీయ ఫ్యామిలీ మృతి కేసులో కీలక పరిణామం



**అమెరికా:**సుమారు మూడేళ్ల క్రితం కెనడా నుంచి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ఓ భారతీయ కుటుంబం చేసిన ప్రయత్నం విషాదాంతమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. సరిహద్దుల్లో తీవ్రమైన మంచు తుపాను కారణంగా చలికి గడ్డ కట్టి ఆ గుజరాతీ కుటుంబమంతా దుర్మరణం పాలైంది. ఆ వ్యవహారంలో డర్టీ హ్యారీకి తాజాగా అమెరికా కోర్టు జైలు శిక్ష విధించింది.అవును... అమెరికా – కెనడా సరిహద్దుల్లో మంచు తుపాను కారణంగా చలికి గడ్డకట్టి ఓ కుటుంబ దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతులను జగదీశ్ బల్ దేవ్ భాయ్ పటేల్ (39), ఆయన భార్య వైశాలిబెన్ (37), కుమార్తె విహంగి (11), కుమారుడు ధార్మిక్ (3)గా గుర్తించారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనతో ఓ అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా నెట్ వర్క్ బయటపడింది. ఆ ముఠాను నడిపిస్తున్న భారతీయుడు హర్షకుమార్ పటేల్ అలియాస్ డర్టీ హ్యారీకి తాజాగా అమెరికా కోర్టు జైలు శిక్ష విధించింది. ఇందులో భాగంగా... డర్టీ హ్యారీని దోషిగా తేలుస్తూ కోర్టు అతడికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించింది. 2024 ఫిబ్రవరిలో చికాగోలోని ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి డర్టీ హ్యారీని అరెస్ట్ చేసిన పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ మానవ అక్రమ రవాణా నెట్ వర్క్ ను డర్టీ హ్యారీతో పాటు ఫ్లోరిడాకు చెందిన ఆంటోనీ షాండ్ కలిసి నడుపుతున్నారని విచారణలో గుర్తించారు. భారతీయులను కెనడాకు రప్పించి, వారిని అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్నట్లు తేలింది.2022 జనవరిలోనూ ఇలాగే ఆ గుజరాతీ ఫ్యామిలీ సహా మరో ఏడుగురిని అమెరికా – కెనడా సరిహద్దు వద్దకు తీసుకొచ్చారు. అయితే..

ఆ సమయంలోనే విపరీతంగా మంచు కురవడంతో ఆ గుజారాతీ ఫ్యామిలీ మంచులో కూరుకు పోయింది. అదే సమయంలో మరో ఏడుగురు నడుచుకుంటూ సరిహద్దు దాటినప్పటికీ.. కేవలం ఇద్దరు మాత్రమే ఆంటోనీ ఏర్పాటు చేసిన వ్యాన్ వద్దకు చేరుకోగలిగారు.ఆ ఇద్దరినీ తీసుకుని అమెరికాలోకి వెళ్తుండగా..

భద్రతా సిబ్బంది అడ్డుకొని ఆంటోనీని అరెస్ట్ చేసింది. ఆ తర్వాత తీగ లాగితే ఆ ముఠాను నడిపిస్తున్న భారతీయుడు హర్షకుమార్ పటేల్ అలియాస్ డర్టీ హ్యారీ డొంక బయటపడింది. దీంతో.. వీరిద్దరినీ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో తాజా విచారణలో కోర్టు డర్టీ హ్యారీకి 10 ఏళ్లు జైలు శిక్ష విధించింది.

# దృశ్యం.. దృశ్యం 2 చూసి ప్లాన్ చేసింది అడ్డంగా దొరికింది

**హైదరాబాద్:**రీల్ వేరు..రియల్ వేరన్న చిన్న విషయాన్ని చాలామంది మర్చిపోతుంటారు. కొన్ని సినిమాల్ని స్పూర్తిగా చేసుకొని చోరీలు.. మర్డర్లు ప్లాన్ చేసి బుక్ అవుతుంటారు. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి గుజరాత్ లో చోటు చేసుకుంది. భర్తను వదిలేసి.. ప్రియుడితో జంప్ అయ్యేందుకు వేసిన మర్డర్ ప్లాన్ రివర్సు అయ్యి.. చివరకు బాయ్ ఫ్రెండ్ తో కలిసి పోలీసులకు దొరికిపోయిన వైనం సంచలనంగా మారింది. భారీగా విజయవంతమైన దృశ్యం..దృశ్యం 2 సినిమాల స్పూర్తితోనే తాను ప్లానింగ్ చేసినట్లుగా చెప్పటంతో పోలీసులు సైతం అవాక్కుఅయిన పరిస్థితి. గుజరాత్ లోని పాటన్ జిల్లా జఖోట్రా గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది.

ఈ మొత్తం ఎపిసోడ్ లో ఒక అమాయకుడు బలయ్యాడు. ఇంతకూ అసలేం జరిగిందంటే గుజరాత్ కు చెందిన 22 ఏళ్ల వివాహిత గీతా అహిర్ కు 21 ఏళ్ల భరత్ తో వివాహేతర సంబంధం ఉంది. భర్తను వదిలేసి.. ప్రియుడితో కలిసి రాజస్థాన్ కు వెళ్లిపోయి గుట్టుగా బతికేయాలని ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా ఒక ప్లాన్ వేసింది. తన స్థానంలో మరొకరిని చంపేసి..



తాను చనిపోయినట్లుగా అబద్ధాన్ని నిజంగా క్రియేట్ చేసి.. తాను తన ప్రియుడితో వెళ్లిపోతే మళ్లీ తనను ఎవరూ గుర్తించరని భావించింది.ఇందుకు అవసరమైన ఒక శవం కోసం అర్ధరాత్రి వేళ రోడ్డుపై ఒంటరిగా వెళుతున్న 56 ఏళ్ల హర్జీభాయ్ సోలంకీని భరత్ చేత చంపించింది. గీతా వేసిన ప్లాన్ కు తగ్గట్లే.. ఆ శవాన్ని మంగళవారం రాత్రి గీత ఉండే గ్రామానికి తీసుకొచ్చాడు. అందరూ నిద్రపోయాక ఇంటి నుంచి ప్రియుడితో కలిసి బయటకు వచ్చి.. శవానికి తన దుస్తుల్ని తొడిగింది. కాళ్లకు తాను ధరించే గజ్జెల్ని తొడిగింది.

ఆ తర్వాత శవాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి ఇద్దరూ కలిసి పారిపోయారు. కుటుంబ సభ్యులు ఇది తన శవమే అనుకుంటారని గీత భావించింది. అర్ధరాత్రి తర్వాత గీత ఇంట్లో లేదన్న విషయాన్ని గుర్తించి ఆమె కోసం వెతకటం మొదలు పెట్టారు. కాలిన శవాన్ని చూసిన తర్వాత తన గురించి వెతకటం ఆపేస్తారనిగీత భావించింది. కాకుంటే.. వారు కాల్చిన శవం కొంతమేర మాత్రమే కాలటం.. దుస్తులు మహిళవి ఉన్నా.. చనిపోయింది పురుషుడు కావటంతో పోలీసులకు సందేహం వచ్చింది.వెంటనే.. గీత ఆచూకీ కోసం వెతకటం షురూ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జోధ్ పుర్ కు వెళ్లేందుకు పాలన్ పుర్ రైల్వే స్టేషన్ లో వెయిట్ చేస్తున్న గీత.. భరత్ లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. విచారణలో భాగంగా తాను ప్లాన్ చేసిన మొత్తం విషయాల్ని చెప్పటమే కాదు.. తనకు స్పూర్తిగా దృశ్యం.. దృశ్యం 2 సినిమాలు నిలిచినట్లుగా చెప్పటంతో పోలీసులు అవాక్కైన పరిస్థితి.

# తాజా కొవిడ్ కేసులతో టెన్షన్ పడాల్సింది ఎంత



**హైదరాబాద్:**విన్నంతనే ఉలిక్కిపడేలా చేయటమే కాదు.. జీవితంలో కొవిడ్ నాటి పరిస్థితులు మళ్లీ ఎదురు కాకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. అందుకే కొవిడ్ అన్నంతనే ఉలికిపాటు ఖాయం. గడిచిన కొంతకాలంగా కొవిడ్ మాట అప్పుడప్పుడూ వింటున్నా.. ఈసారి మాత్రం సౌండ్ కాస్త ఎక్కువగానే వినిపిస్తోంది. విదేశాల్లోనూ కొవిడ్ కేసులు నమోదవుతున్న తీరు.. తాజా వేరియంట్ ను అంత సింపుల్ గా తీసుకోకూడదన్న మాటలు వినిపిస్తున్నాయి. ఏపీ లాంటి రాష్ట్రాల్లో ఈ వేరియంట్ మీద మరింత అప్రమత్తత పెరిగేలా అడ్వైజరీ విడుదలైంది. ఏపీతో పోలిస్తే తెలంగాణ ప్రభుత్వం తన ప్రకటనతో టెన్షన్ తెప్పించలేదనే చెప్పాలి.ఇదిలా ఉంటే.. దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోందని.. మంగళవారం రాత్రి నాటికి దేశంలో యాక్టివ్ కొవిడ్ కేసులు 1010గా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కొవిడ్ కొత్త వేరియంట్ ఎన్ బీ.1.8.1తో పాటు ఎల్ఎఫ్.7ను భారతదేశంలో గుర్తించిన విషయం తెలిసిందే. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర కొవిడ్ కేసుల వ్యాప్తి తక్కువగానే ఉందంటున్నారు. ఎక్కడో ఒకరిద్దరు మినహాయిస్తే.. ముఖానికి మాస్కులు పెట్టుకొంటున్న వారి సంఖ్య కూడా ఎక్కువగా కనిపించని పరిస్థితి.ఇలాంటి వేళ కొవిడ్ తాజా వేరియంట్ను ఎంత సీరియస్ గా తీసుకోవాలి? జాగ్రత్తల విషయంలో ఎలా ఉండాలి? లాంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటివరకు పరిస్థితిని సమీక్షిస్తే.. కొవిడ్ తాజా వేరియంట్ల తీవ్రత మన దేశంలో తక్కువగా ఉన్నా.. అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందంటున్నారు. ఇక.. కొవిడ్ కేసులు పెరగటానికి కారణం.. గతంలో ఇన్ఫెక్షన్లు సోకడం.. టీకాలు వేసుకోవటం ద్వారా వచ్చిన రోగనిరోధక శక్తి క్షీణించటం కూడా కారణంగా చెబుతున్నారు.ఇప్పుడు వెలుగు చూసిన కొత్త వేరియంట్లు (జేఎన్.1, ఎన్ బీ 1.8.1) బాధితుల్ని తీవ్రంగా ఇబ్బంది పెట్టిన దాఖలాలు కనిపించ లేదన్న మాట పలువురి నోట వినిపిస్తోంది. అధిక తేమతో కూడిన పరిస్థితుల్లో ఈ వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. తాజాగా ఎంట్రీ ఇచ్చిన రుతుపవనాలు.. గాలిలో తేమ శాతం అదికంగా ఉండటం లాంటి పరిస్థితుల్లో కొవిడ్ కొత్త వేరియంట్ వ్యాప్తి ఎక్కువయ్యే ప్రమాదం ఉందంటున్నారు.ప్రపంచ వ్యాప్తంగా చూస్తే. సింగపూర్.. ఇతర ఆగ్నేయాసియా దేశాల్లో కేసుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నాయి. భారత్ లో మాత్రం కొవిడ్ వ్యాప్తి కొన్ని ప్రాంతాలకే పరిమితమైనట్లుగా కనిపిస్తోంది. దేశంలో నమోదైన మొత్తం యాక్టివ్ కేసుల్లో 43 శాతం కేరళలోనే ఉండగా.. తర్వాత మహారాష్ట్ర 21 శాతంతో.. ఢిల్లీ (10 శాతం).. గుజరాత్.. తమిళనాడు రాష్ట్రాలు సింగిల్ డిజిట్ లో ఉన్నాయి.ఇప్పుడున్న పరిస్థితుల్లో 60 ఏళ్లకు పైబడిన వారు.. అనారోగ్యాలతో బాధ పడే వారు మాత్రం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం తప్పనిసరిగా చెబుతున్నారు. రద్దీగా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు ధరించటం.. చేతుల్ని శుభ్రంగా ఉంచుకోవటం.. కొవిడ్ లక్షణాలు కనిపిస్తే స్వీయ నిర్బంధంలోకి వెళ్లటం లాంటి చర్యలు తీసుకోవటం మంచిదంటున్నారు. మొత్తంగా చూస్తే.. ఇప్పటి వేరియంట్లను బూచీలా చూసి భయపడటం కన్నా.. అప్రమత్తతతో జాగ్రత్తగా ఉండటం మంచిదని చెప్పక తప్పదు.

# అప్పట్లో ఆర్థిక సంక్షోభం ఇప్పుడు బిలియనీర్ల కేరాఫ్ అడ్రస్

**హైదరాబాద్:**ఏ వీధిలో చూసినా ఖరీదైన కార్లు.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నులు వాడే విలాసవంతమైన కార్లు.. ఆ దేశంలోని ప్రతి గల్లీలోనూ కనిపిస్తాయి. ఆ దేశ నగరాన్ని చూస్తే.. ఏదో భారీ మూవీ సెట్టింగ్ లా ఉంటుందే తప్పించి.. రియల్ లైఫ్ లో ఇంతటి సంపన్న నగరమా? అన్న భావన కలగటం ఖాయం. ఏదో మాట వరసకు ఆ ఫీలింగ్ కాదు.. ఆ దేశంలో వేసే ప్రతి అడుగులోనూ ఈ విషయాన్ని నిజమని చెప్పే బోలెడన్ని ఉదంతాలు అక్కడ పోగుపడినట్లుగా ఉంటాయి. ఇంత బిల్డప్ ఇస్తున్నారు? ఇదే దేశం? ఇదెక్కడ ఉంది? ఒకప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఒక చిన్న దేశం.. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేశంగా మారింది. అదే.. మొనాకో.బిలియనీర్లకు కేరాఫ్ అడ్రస్ గా ఉండే ఈ దేశం ఫ్రాన్స్ కు ఆగ్నేయంగా ఉన్న మధ్యధరా తీర ప్రాంతం ఉండే చిన్న దేశంగా చెప్పాలి. ఎక్కడ చూసినా విలాసవంతమైన భవంతులు..ఖరీదైన కార్లు.. తీరంలో కళ్లు చెదిరే యాట్ లే కనిపిస్తాయి. లగ్జరీ లైఫ్ కు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఈ దేశంలో తమకో అడ్రస్ ఉండాలని సంపన్నులు అదే పనిగా ప్రయత్నిస్తుంటారని చెబుతారు. ఎందుకింత క్రేజ్ అంటే.. ఆ దేశంలోని జీవన విధానం మాత్రమే కాదు.. ఆదాయపన్ను



లేకుండా ఉండటం కూడా ఒక కారణం.ఇప్పుడు ఇంతలా ఉన్న ఈ చిన్న దేశం 19వ శతాబ్దం మొదట్లో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో మాంటే కార్లో క్యాసినో ఏర్పాటు చేస్తూ ప్రిన్స్ చార్లెస్ 1 తీసుకున్న నిర్ణయం మొనాకో తలరాతనే మార్చేసింది. దీనికి తోడు ఆదాయపన్ను రద్దు చేయటం సంపన్నుల్ని అమితంగా ఆకర్షించింది. ఫ్రాన్స్ పౌరులకు మినహా మరెవ్వరికీ అక్కడ ఆదాయపన్ను ఉండటకపోవటం.. దీనికి సంబంధించి 1869లో జరిగిన ఒప్పందం ఆ దేశాన్ని మరో లెవల్ వెళ్లేలా చేసిందని చెప్పాలి.ఇప్పుడు ఆ దేశ జనాభా కేవలం 38 వేలు మాత్రమే. ప్రపంచంలో ఎక్కడా లేనంత మిలియనీర్లు ఇక్కడ కనిపిస్తారు. ఇక్కడ స్థిరనివాసం కోసం సంపన్నులు తీవ్రంగా ప్రయత్నిస్తుంటారు. మరికొందరు అయితే అద్దె నివాసం ఉన్నా ఫర్లేదనుకుంటారు. సంపన్నులకు ఈ దేశం అంతటి క్రేజ్ గా చెప్పాలి. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం ఇక్కడవారి తలసరి జీడీపీ 2.56 లక్షల డాలర్లు. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ.2.18 కోట్లు. అమెరికా తలసరి ఆదాయం 82 వేల డాలర్లు. అంటే.. దగ్గర దగ్గర అమెరికా తలసరి ఆదాయం కంటే రెండున్నర రెట్లు ఎక్కువగా చెప్పాలి.ఈ దేశంలో నివసించే ప్రతి ముగ్గురిలో ఒకరు బిలియనీర్లుగా చెబుతారు. ఈ దేశానికి సంపన్నులు క్యూ కట్టటం వెనుక మరిన్ని కారణాలు ఉన్నాయి. భద్రతా పరంగా సురక్షిత ప్రాంతం కావటం.. అంతర్జాతీయ స్కూళ్లు.. ఆసుపత్రులతో పాటు ఆదాయ పన్ను అన్నదే లేకుండా ఉండటం ఇందుకు కారణాలుగా చెప్పాలి. వారసత్వ పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం ఉండదు. కొందరికి ఉన్నా గరిష్ఠంగా 16 శాతం మాత్రమే ఉంటుంది. రాజకీయ స్థిరత్వం.. ఉన్నత జీవనప్రమాణాలు సంపన్నులు మొనాకో వైపు చూసేందుకు చెప్పాలి.

# అమ్మ.. అమ్మే.. 85 ఏళ్ల వయసులో కూతురికి కిడ్నీ ఇచ్చింది

**రాజస్థాన్ :**అమ్మంటే అమ్మే. ఆమెను రీప్లేస్ చేయటం ఎవరి తరం కాదు. ఇటీవల కాలంలో వచ్చిన సామాజిక మార్పుల్లో భాగంగా అమ్మతనానికి మచ్చ తెచ్చే కొన్ని ఉదంతాల్ని చూస్తున్నాం. ఇప్పుడు చెప్పే ఉందతం మాత్రం అమ్మ పాత్రకు మరింత విలువ పెరిగేలా ఉంటుందని చెప్పాలి. 85 ఏళ్ల వయసులో కూమార్తె తీవ్ర ఆనారోగ్యానికి గురైన వేళ.. అమ్మగా ఆమె వెంట ఉంటానని చెప్పటమే కాదు.. ఆరోగ్యంగా ఉన్న తన కిడ్నీని కూమార్తెకు ఇచ్చేసిన వైనం రాజస్థాన్ లోని జైపూర్ లో చోటు చేసుకుంది.50 ఏళ్ల గుడ్డీకి రెండు కిడ్నీలు పాడయ్యాయి. కొన్ని నెలలుగా డయాలసిస్ చేయించుకుంటున్నా పరిస్థితుల్లో మార్పు లేకపోగా.. ఆమె ఆరోగ్యం మరింతగా దిగజారిన పరిస్థితి. ఇలాంటి వేళ.. కిడ్నీలను మార్చటమే అందుకున్న మెరుగైన ప్రత్యామ్నాయంగా



వైద్యులు సూచన చేశారు. దాతల కోసం పెద్ద ఎత్తున అన్వేషించారు. అయినా.. ఆమెకు మ్యాచ్ అయ్యే కిడ్నీలు లభించలేదు.ఇలాంటి వేళ.. కుమార్తె గుడ్డీని కాపాడేందుకు ఆమె తల్లి ముందుకు వచ్చింది. తన కిడ్నీని కూమార్తెకు అమర్చాల్సిందిగా వైద్యుల్ని కోరింది. 60–65 ఏళ్ల వయసు వారే కిడ్నీని దానం చేసేందుకు భారీ రిస్కుగా భావిస్తారని.. అందుకు భిన్నంగా 85 ఏళ్ల వయసులో కుమార్తె కోసం కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వైనం వైద్యులను విస్మయానికి గురిచేసింది. ఆమె మనోబలం.. ఆరోగ్య పరిస్థితి.. మానసికంగా సన్నద్ధం కావటం లాంటి అంశాల్ని పరిగణలోకి తీసుకున్న వైద్యులు.. 85 ఏళ్ల బుధోదేవి కిడ్నీని ఆమె కుమార్తె గుడ్డీకి విజయ వంతంగా అమర్చారు.ఇలాంటి మాన వీయ ఉదంతాలు మనుషుల్లో మరింత పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కిడ్నీ మార్పిడి తర్వాత బుధో దేవి రావటంతో.. చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్**



**ఆదిలాబాద్ జిల్లా బీమ్ పూర్ : మే 29,** :ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం మార్కగూడ గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో చట్టాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ ఆక్టివిస్టు, సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ హాజరై మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా సహ చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సహ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు అని, ప్రభుత్వ పథకాల, కార్యక్రమల నిధుల వివరాలు, ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, గిరిజన చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, ఉద్దేశం, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సహ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ సహ చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు తనిఖీ చేసే హక్కు ఉందని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు పోచ్చన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్నూర్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

## -ఎస్సై విజయ్ కొండ



**మద్నూర్: మే 29,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని సోమలింగాల గుట్ట వద్ద గురువారం రోజున క్రికెట్ టోర్నమెంట్ను ఎస్సై విజయ్ కొండ ప్రారంభించారు. క్రికెట్ ప్లేయర్ను పరిచయం చేసుకుని క్రికెట్ ఆడారు. క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ చౌలవార్ హన్మండ్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వట్నల్ వార్ రమేష్,రాజేష్ సెట్ కాంకని క్రికెట్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట కి ఇంటి గ్రేటెడ్ స్కూల్ మంజూరు

**ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి - ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చిత్రాపటాలకి క్షీరాభిషేకం**



**వర్ధన్నపేట ప్రతినిధి :మే 29,** వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్ర పటాలకు క్షీరా భిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. వర్ధన్నపేట నియోజక వర్గానికి 200 కోట్లతో అత్యధిక నిధులు కేటాయించి అన్ని రకాల సదుపాయాలతో కూడిన స్కూలును మన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధించడంల ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కృషి కి నిదర్శనం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి బంగారు భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడంతో పాటు విద్యాభివృద్ధికి, తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. చదువుకుంటేనే మంచి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందించడానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మైస సురేష్, ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, మహమ్మద్ అప్సర్ కర్ర మాలతి రెడ్డి,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ యూత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాలు,నూతన వైరింగ్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి:మే 29** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 11వ వార్డులోని కేశవ నగర్, 10వ వార్డులోని గుడిసెల కాలనీలలో గురువారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్మల శ్రీకాంత్ రెడ్డి లు పర్యటిం చారు. కల్వకుర్తి శాసనస భ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సార్ గారి సహకా రంతో ఆయా కాలనీలలో విద్యుత్ స్థంబాలు, నూ తన వైరింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్, పాండు రంగా రెడ్డి, సుభాని, పడకంటి వెంకటేష్, శేఖర్, శివ తదితరులు ఉన్నారు..

# టేమ్రిస్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో హాస్టల్ మేనేజ్మెంట్ గా బాధ్యత లు స్వీకరించిన అహ్మద్ ఉల్లా ఖాన్



**ఆదిలాబాద్:మే29,** ఆదిలాబాద్ జిల్లాలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డిస్టిక్ ఫార్మసీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అహ్మద్ ఉల్లా ఖాన్, గతంలో కొమరం భీమ్ జిల్లా డిస్టిక్ డిఎండబ్ల్యూఓ మొట్ట మొదటి మైనారిటీ వెల్ఫేర్ అధికారిగా విధులు నిర్వ హిస్తున్నప్పుడు 40 కోట్లతో ఐటిఐ వసతి గృహాలను, మైనార్టీ రెసిడెన్స్ వసతి గృహాలను నిర్మించి 2016-18 సంవత్స రంలో ఉత్తమ విధులు నిర్వ హించి నందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ విధి నిర్వహణ పురస్కార్ అవార్డులు అందు కున్నారు.ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా డిఎం అండ్హెచ్ఓ కార్యాలయం లో ఫార్మసీ అధికారిగా విధులు నిర్వహిస్తూనే ఈరోజు ఫారెన్ సర్వీస్ డిప్యూటేషన్ పై టేమ్రిస్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ లో హాస్టల్ మేనేజ్మెంట్ గా బాధ్యతను స్వీకరించారు.అహ్మద్ ఉల్లాఖాన్ బదిలీ అవ్వడంతో వారిని సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించి సత్క రించిన డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రిలీవ్ ఆర్డర్ ఇచ్చిన అనంతరం డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ!బదిలీ అనేది ప్రతి ఒక్కరికి సహజమని, విధులు నిర్వహిస్తున్న అన్ని రోజులు పారదర్శకతతో జవా బుదారీతనంతో ప్రజలకు సేవ చేయడం ఉత్తమం అన్నారు. ఇలాంటి మంచి అధికారిని కోల్పో వడం బాధాకరమని మన కార్యాలయం నుండి రిలీవ్ చేయడానికి మనసు ఒప్పుకోవడం లేదని అన్నారు.మీరు ఎక్కడికి వెల్లి ఎన్నో ఉన్నత పదవు లు చేపట్టిన మా మనసు లో శాశ్వతంగా ఉంటారని అన్నారు.ఈ కార్యాక్రమం లో ఫరేన్ సర్వీస్ డిప్టేషన్ పై వెళ్తున్న అహ్మద్ ఉల్లాఖాన్, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ నరేందర్ కార్యాలయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**




**వర్ధన్నపేట ప్రతినిధి: మే 29** భారతదేశానికి వెన్ను ఎముక లా నిలుస్తున్న రైతుల అభివృద్ధి ధ్యేయంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడానికి 16 రకాల పంటల మద్దతు ధర పెంచడమే నిదర్ శనంగా నిలుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహే ందర్ రెడ్డి తెలిపారు, 2014లో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం వచ్చిన తర్వాత దాదాపు అన్ని రకాల పంటలపై మద్దతు ధరను పెంచుతూ రైతులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ.. రైతులకు కావలసిన ఎరువులను సబ్సిడీ ద్వారా అందిస్తూ, ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరానికి 6000 రూపాయలు రైతులకు అందిస్తూ వ్యవసాయని ప్రోత్సహించడమే ధ్యేయంగా పెట్టుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను ప్రోత్సహిస్తూ దాదాపుగా అన్ని పంటల మద్దతు ధరను రెండింతలు చేస్తూ, రైతుల ప్రయోజనం కోసం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. కూలి రైతుల బీమా కోసం లేబర్ బీమా కార్డులను అందిస్తూ, రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటూ వారి కేటాయించిన రుణాలను మాఫీ చేయడం కోసం కూడా 18 వేల కోట్లను కేటాయించి దేశంలోనే వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆ విధంగా అందరికీ సహాయ సహకారాలు అందించడానికి ఎరువుల మీద సబ్సిడీ అందించడానికి నానో యూరియా, నానో డి ఏ పి తీసుకువచ్చి రైతులకు మరింత మేలు చేయడం కోసం ఎన్నో విధాలుగా ప్రయత్నం చేస్తుందని

ఈ విధంగానైనా రైతులు వ్యవసాయం కొనసాగించి తమ కష్టాలను తీర్చుకొని ఎంతో కొంత అయినా రైతులు తమ వృత్తిని కొనసా గిం చడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ద్వా రా లభించే అన్ని సబ్సిడీ విధానాల కోసం గ్రామాల్లో కిసాన్ విశిష్టత కార్డుల కోసం గ్రామ వ్యవ సాయ అధికారుల వద్ద తమ వివరాలు నమోదు చేసుకోవాలని కూడా మహేందర్ రెడ్డి తెలిపారు.

# సంక్షేమ,అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వర్ధన్నపేట ప్రతినిధి : మే 29** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లతో కలసి జిల్లా కలెక్టర్లు, సత్య శారద, రిజ్వాన్,సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరెట్ కార్యాలయం ఎదుట ఆదివాసి గిరిజన రైతులపాడుభూముల హక్కుల రక్షణకై

**అటవీ అధికారుల వేధింపులు అరికట్టాలని రిలే నిరాహార దీక్ష.విజయవంతం పెంచికల్ పేట్ సర్మేడిఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:మే 29,**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుటఆదివాసీ గిరిజన రైతులు అటవీ హక్కుల, ఫారెస్ట్ వేధింపులనుండి రక్షణ సాగుచేస్తున్న భూములను అడ్డుకోకూడదని జీవన ఆధారమైన అటవీ పొడుభూములను ఆదివాసీ గిరిజన రైతులను అడ్డుకోకూడదని ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఏ 2006 ను పూర్తిగా అమలు చేసి పోడు రైతుల సమస్య ల పరిష్కరం చెయ్యాలని,అలాగే ప్రభుత్వ అభివృద్ధి పథకాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మౌళిక వసతులైన రోడ్డు నిర్మాణం, అంగన్వాడీ బడుల నిర్మాణం అడ్డు కొని అభివృద్ధి కి ఆదివాసులను దూరం పెడుతున్నారు, మన హక్కుల సాధన కొరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట రాజ్ గోండ్ సేవా సమితి పంచాయతీ రాయ్ సెంటర్ పెంచికల్పేట్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దిక్షసర్మేడి పొర్తేటి ప్రభాకర్, అధ్యక్షులు మడవి మల్లేష్, మడప శ్రీను, తలండి చంద్రయ్య, ఆలం లస్మయ్య, మడవి చంద్రశేఖర్,తలండి మధుకర్, తలండి చుక్కయ్య,. మడే శివయ్య ఈ కార్యక్రమం లో కుమురం భీమ్ జిల్లా జిల్లా మేడి కుర్సింగ మోతిరం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి మడవి నర్సింగరావు, ఐటీడీఏ మాజీ చైర్మన్ సిడం అర్జు మాస్టర్,రాష్ట్ర తుడుం దెబ్బ వ్యవస్థపాక అధ్యక్షులు బుర్స పోచయ్య.డీసీసీ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, శాంతియుత నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## ఎస్ఐ మాధవ రెడ్డి



**కల్వకుర్తి:మే 29,**కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో టాస్కోర్స్ బృందం ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారి సురేష్,ఎస్సై మాధవ రెడ్డి కలిసి ఎరువులు, విత్తనాలు అమ్మే దుకాణాలల్లో గురువారం తనిఖీలు నిర్వహించి,స్టాక్ రిజిస్టర్లను,నిల్వలను పరిశీలించారు.ఈ విధంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ప్యాకెట్ లలో ఉన్న విత్తనాలనే అమ్మాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు. రైతులు విత్తనాలు కొని రసీదు పొంది భద్రపారుచుకోవాలని సూచించారు.గ్రామాలలో ఉండే రైతులు వ్యవసాయశాఖ లైసెన్సు లేకుండా వ్యాపారం చేసుకునే వారి వద్ద కొనుగోలు చేయొద్దు అని చెప్పారు

# జంఝువతి బాధిత గ్రామాలలో బైకు యాత్ర

**శుక్రవారం జరగనున్న జంఝువతి జల హారతిలో పాల్గొనాలని పిలుపు**
**జంఝువతి సాధనకు కలిసి రావాలన్నా జంఝువతి సాధన సమితి ప్రతినిధులు**




**పార్వతీపురం మే 29** పార్వతిపురం మన్యం జిల్లా కొమరాడ మండలం, రాజ్యలక్ష్మి పురం గ్రామ సమీపంలో గల జంఝూవతి సాధన సమితి ప్రతినిధులు బైకు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం పార్వతీపురం లోని రాయగడ రోడ్డు వివేకానంద కాలనీ వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి బైక్ యాత్రను జంఝువతి సాధన సమితి కార్యచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి ఆ సమితి ప్రతినిధులు వంగల దాలీ నాయుడు, పాలక రంజిత్ కుమార్, ఈవి నాయుడు,తీర్ల గౌరీ శంకర్రావు, వారణాసి శ్రీహరి, చుక్క చందర్రావు, సిగడ భాస్కరరావు, ఎన్ బలరాము, మేడిశెట్టి రామచంద్రరావు, చల్లరాపు వెంకట్ నాయుడు తదితరులతో కలిసి బైక్ యాత్ర ప్రారంభించారు. కొమరాడ మండలం శివిని, విక్రాంపురం, అర స్వామి నాయుడు వలస, గంగిరేగువలస, జంఝువతి జంక్షన్, రాజ్యలక్ష్మి పురం, కంది వలస, కుమ్మరి గుంట, కొత్త కంభవలస, అంకుళ వలస,సుందరాపురం తదితర గ్రామాలలో బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల సర్పంచులు పెద్దలతో మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా మనల్ని ఊరిస్తున్న జంఝువతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రైతులంతా ముక్తకంఠంతో జంఝువతి కావాలని ఎలుగెత్తి కోరితే ప్రభుత్వాలు దిగివచ్చి జంఝువతి ప్రాజెక్టును పూర్తిచేస్తాయన్నారు. ఒడిస్సాలో, ఆంధ్రప్రదేశ్లో, కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటతో ఈసారి జంఝువతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాధించేందుకు అవకాశం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, రైతు, ఉద్యోగ,ఉపాధ్యాయ, ప్రజా సంఘాల,ప్రతినిధులు, యువత,మహిళలు, రైతు సంఘాలు, రైతు కూలీ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జంఝువతి సాధన కోసం ఈ నెల 30న ఉదయం 9 గంటలకు జంఝువతి ప్రాజెక్టు వద్ద చేపట్టబోయే జల హారతి కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఐ, కాంగ్రెస్ తదితర పార్టీలు జఝువతి సాధన సమితి కి మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని పూర్తిస్థాయి ప్రాజెక్టును సాధిస్తే ఈ ప్రాంతం వెనుకబాటుతనం పోతుందని, వలసలు నివారించబడతాయన్నారు. ముఖ్యంగా పేదరికం పోతుందన్నారు. కాబట్టి అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మొదలైంది



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు,మే 29,**దేశం లో సుమారు 1.5 కోట్ల మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణలో భాగంగా భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత కృషి సంకల్ప అభియాన్ స్థానిక సాలూరు మండలం మామిడిపల్లి, తోణాం, కురుకుట్టి గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం రస్త కుంటుబాయి వారి ఆధ్వర్యంలో మొదలైంది మే 29 మొదలు జూన్ 12 వరకు ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతుంది. పాడి -పంట ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయడంతో పాటు గ్రామస్థాయి రైతాంగం విజయ గాథలు, రైతు సమస్యలకు సాంకేతిక పరిజ్ఞానం తెలియజేయడం ఈ అభియాన్ ముఖ్య ఉద్దేశం.అదే విధంగా రైతాంగం యొక్క అభిప్రాయాలు సేకరణ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. తేజేశ్వర రావు మాట్లాడుతూ బ్లాక్ బెంగాల్ మేకలు గురించి నేపియర్ గడ్డి గురించి అలానే ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నుండి శాస్త్రవేత్త డాక్టర్ విశ్వనాథ రెడ్డి, పార్వతీపురం జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ బి. శారద, కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ జి. అమృతవీణ , సాలూరు ఏఈఓ శ్రీనివాసరావు విఏఏ సంధ్య ప్రకృతి వ్యవసాయ ఐ సి ఆర్ పి లు రైతులు మహిళలు యువత పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను ఖండిస్తూ జూన్ 1న సదస్సు ఏర్పాటు

**-రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ**



**నర్సంపేట: 29 మే :** వరంగల్ జిల్లా,నర్సంపేట పట్టణంలోని సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యాలయంలో రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో జూన్ 1న ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తూ జరిగే సదస్సుకు సంబంధించి కరపత్రం ఆవిష్కరించారు. నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపాలని, మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని, ఆ ప్రాంతంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న బూటకు ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్ట్ జడ్జిచే విచారణ చేపట్టాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంకేఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి తెలిపారు.ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు కామ్రేడ్ ప్రసాదన్న, అరుణోదయ సాంస్కృతిక రథసారధి చైర్మన్ కామ్రేడ్ విమలక్క, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, ప్రజా కవి కామ్రేడ్ యోచన తదితర నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, ఈర్ల పైడి, జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరన్న,కడారీ సురేష్, కొమ్ముక రవి, భానోత్ రాజు, భానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు

## 100 రోజుల ప్రణాళికలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసిన పురపాలక సంఘ కమీషనర్

### మహమూద్ షేక్



**కల్వకుర్తి:మే 29,**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక తయారుపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి,మెప్మా,ఆర్.పి లకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం జూన్ 02 వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది అని, ప్రణాళిక రూపకల్పనకు వార్డు అధికారులు సంబంధించిన వార్డుల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలన్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం, మురికి కాల్వల శుభ్రత,మొక్కలను నాటి,వాటిని సంరక్షించడం,దోమల నివారణ చర్యలు వంటి పనులను లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.పట్టణ ప్రణాళిక విభాగంలో చేయు వీధి దీపాల ఏర్పాటు,
మంచి నీటి సరఫరా,ట్రేడ్ లైసెన్సు లు జారీ చేసే విధానం తదితర అంశాలపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ అహ్మద్ షబ్బీర్,మేనేజర్ రాజ కుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శివ,వార్డు ఆఫీసర్లు,మెప్మా,ఆర్.పి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జలుమూరి మణికుమార్ కు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 29,** :జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా బిజెపి నేత జలుమూరు మణికుమార్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఏ. శ్యామ్ ప్రసాద్ నుండి ఆదేశాలు వచ్చినట్టు మీడియాకు తెలిపారు. జిల్లా మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఉన్నారు. కమిటీలో సభ్యులుగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా ఎస్పీ తో పాటు కొందరు గెజిటెడ్ అధికారులు ఉన్నట్టు సమాచారం. చలుమూరి మణికుమార్ కు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## టౌన్ ప్లానింగ్ సర్వేయర్స్ సమావేశంలో సాలూరు నుండి పాల్గొన్న బాలబోలు రవి




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 29,** రాష్ట్రస్థాయిలో వాల్టప్ అసోసియేషన్ టౌన్ ప్లానింగ్ సర్వేయర్స్ సమావేశం ఇటీవల విజయవాడలో నిర్వహించారు. ఇది రాష్ట్ర స్థాయిలో జరిగిన 3 వ సమావేశం. ఈ సమావేశంలో పలు విషయాలపై హెచ్ఎలు జరిగాయి సాలూరు నుంచి ఈసీ మేంబర్ బాలబోలు రవి పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం




**గుర్రంపోడు :మే 29,**
:గుర్రంపోడ్ మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలలో 6 నుండి 10 వతరగతి వరకు వున్న బోధనను ఈ విద్యా సంవత్సరానికి 2025-26 కు గాను ప్రభుత్వం 11 వ తరగతి అనగా ఇంటర్ మీడియట్ ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో కంప్యూటర్ సైన్స్ గ్రూ ప్ ప్రవేశ పెట్టారు. కావున మీ పిల్లలను మన కేజీబీవీ గుర్రంపోడు పాఠశాల లో చేర్పించండి మేము నాణ్యమైన విద్య, పరిశుభ్రం ఐన నాణ్యమైన రుచికరమైన భోజనం అందిస్తూ, పూర్తి రక్షణ కలిగిన ఆహ్లాద కరమైన వాతావరణం లో విద్యను అందించి విద్యా ర్థుల ను సర్వతో ముఖులుగా తీర్చిదిద్దుతాము. మన కేజీబీవీ గుర్రంపోడు పాఠశాలలో విద్యార్హత కలి గి, మంచి బోధన నైపుణ్యం లో అనుభవంకలిగిన బోధన సిబ్బంది కలరు, విద్యార్థుల పట్ల శ్రద్ధ కలిగిన బోధనేతర సిబ్బంది కలరు.6-11 వరకు ఇంగ్లీష్ మీడియం. మా పై నమ్మకం ఉం చం డి మీ బిడ్డలవిద్యా భవిషత్ ఆశయాలు నెరవేరేలా మేము చూస్తాము.6వ తరగతి లో 40 సీ ట్స్, 11వ తరగతిలో 40 సీట్స్,కంప్యూటర్ సైన్స్ గ్రూప్ లో కలవు అని ప్రిన్సిపల్ విజయశ్రీ తెలిపారు.

## కుమార్తె పుట్టినరోజున గ్రామ పంచాయితీ సిబ్బందికి దుస్తుల అందజేసిన గొలనకొండ వేణ



**నర్సంపేట:29 మే** :వరంగల్ జిల్లా, నర్సంపేట మండలంలోని, గురజాల గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి, గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గొలనకొండ వేణు-చైతన్య దంపతుల ప్రథమ కుమార్తె గొలనకొండ సహస్ర పుట్టినరోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిలో ఒకరైన కడగండ్ల నర్సయ్య (చిన్ని)కి గురువారం విలువైన రేమాండ్స్ దుస్తులను సహస్ర చేతుల మీదుగా రామలింగేశ్వర హనుమాన్ ఆలయ ంలో అందించి ఆదర్శంగా నిలిచారు.గత నాలుగు నెలల క్రితం జనవరి 30న వేణు, చైతన్య దంపతుల కుమారుడు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా గురిజాల గ్రామ పంచాయితీ సిబ్బందికీ జీవితాంతం పట్టు చీరలు, రేమాండ్స్ దుస్తులను తమ ముగ్గురు పిల్లల పుట్టిన రోజున అందించడానికి గ్రామంలో తొలి సారిగా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అక్టోబర్ 10న తమ కనిష్ఠ కుమార్తె ఆరాధ్య పుట్టినరోజున కూడా మరో మహిళా పంచాయితీ సిబ్బందికి పట్టుచీర అందజేస్తామని వేణు చైతన్య దంపతులు తెలిపారు.

# నకిలీ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఎస్పి టి. శ్రీనివాస రావు



**జోగులాంబ గద్వాల. అల్లంపూర్ మే 29 :**
జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా చూడాలని, నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న వాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా తక్షణమే స్పందించి పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలం ముందస్తుగా ప్రారంభమై నిరంతరంగా కురుస్తున్న దృష్ట్యా సిబ్బందినీ అప్రమత్త చేస్తూ పోలీస్ స్టేషన్ నందు ఉండెల చూడాలని, ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న అక్కడ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు వెంటనే చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్స్ లలో ఆర్.బి వారితో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని, అలాగే వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందాలు నిత్యం షాప్స్, గోదాములలో తనిఖీలు చేపడుతూ ఆక్టివ్ గా ఉండాలని, రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందేల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.
రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని, జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ విజిబుల్ పోలిసింగ్ ను పెంచాలని, ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు.పోలీస్ అధికారులకు, సిబ్బంది పనితీరును సులభతరం చేసుకునేందుకు అమలవుతున్న హెచ్ ఆర్ ఎం ఎస్ ను అందరూ ఆన్లైన్ లో ఆచరించేవిధంగా చూడాలని, సిబ్బంది లీవ్ లు, గ్రీవెన్స్, రివార్డులు, పనిష్మెంట్ లు తదితర వివరాలు హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా పొందెల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదు అయ్యే కేసులకు సంబంధించిన సీడీ ఫైల్స్ ను రైటర్స్ సి సి టి ఎన్ ఎస్ ద్వారా ఆన్లైన్ లో పొందుపరచాలని చర్యలు తీసుకోవాలని,ప్రజావాణి వచ్చిన ప్రతి పిర్యాదలపై తీసుకున్న చర్యలను రిపోర్ట్ ద్వారా పంపాలని, రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు.
మెగా వెహికల్ చెకింగ్ లు, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లు నిర్వహించి ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పై ప్రజలను చైతన్యం చెయ్యాలని, నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై అధికారులను అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై పలు సూచనలు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. ఆయా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా నిదితులకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలని అన్నారు.
ఈ సమవేశం లో డి .ఎస్పీ మోగిలయ్య , ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు,ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ , డీసీ అర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 500 ఏళ్ల తర్వాత మహా సంయోగం ఈ రాశులకు అద్భుత ధనయోగం



జ్యోతిష్యం ప్రకారం దాదాపు 500 సంవత్సరాల తర్వాత మహా సంయోగం ఏర్పడింది. ఈనెల 14వ తేదీన దేవతల గురువైన బృహస్పతి సంచారం చేశాడు. అలాగే కర్మల ప్రకారం ఫలితాలను ప్రసాదించే శనిదేవుడు మీనరాశిలో సంచారం చేస్తున్నాడు. ఇలా రెండు గ్రహాల మార్పులవల్ల మహా సంయోగం ఏర్పడిందని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. దీనివల్ల అదృష్టానికి, ఐశ్వర్యానికి లోటులేదని చెబుతున్నారు. జాతకంలో ఈ రెండు గ్రహాలు శుభస్థానంలో ఉంటే వారి జీవితం తిరుగులేని విధంగా ఉంటుందంటున్నారు. వాటి వివరాలను తెలుసుకుందాం.వృషభ రాశిపోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి విజయాలున్నాయి. వారికి ఇది చాలా అద్భుతమైన సమయం అని చెప్పొచ్చు. కెరీర్ కు సంబంధించి ఈ రాశివారికి మంచి లాభాలు కలుగుతాయి. ఉద్యోగస్థులకు వేతనాలు పెరిగి పదోన్నతలు లభిస్తాయి. ఆదాయ వనరులు దొరుకుతాయి. వాటితో వ్యాపారాలు ప్రారంభిస్తారు. వచ్చిన లాభాలను ఇతర వ్యాపారాల్లోకి పెట్టుబడులుగా పెడతారు. 500 సంవత్సరాల ఏర్పడిన ఈ యోగంవల్ల దాంపత్య జీవితం చాలా సజావుగా సాగుతుంది.రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్నవారికి అమ్మకాలు, కొనుగోళ్ల ద్వారా భారీ లాభాలను అందుకుంటారు. ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించుకుంటారు. ఇబ్బందుల నుంచి బయటపడతారు. కుటుంబంలో సంతోషం వెల్లివిరుస్తుంది. అందరూ కలిసి విహార యాత్రలకు వెళతారు. భౌతిక సుఖాలను పొందుతారు. పెట్టుబడులు పెట్టడం అనేది వీరికి బాగా కలిసివస్తుంది. పెళ్లి కానివారికి వివాహం కుదురుతుంది. పెళ్లయినవారు అన్యోన్యంగా జీవిస్తారు. జీవిత భాగస్వామితో చెప్పి చేసే పనుల్లో విజయంతోపాటు ఆర్థిక లాభాలుంటాయి. మిథున రాశికొత్తగా పనులు ప్రారంభించడంవల్ల మంచి విజయాలు సాధించి డబ్బులు కళ్ల చూస్తారు. కొన్ని పనులవల్ల భారీమొత్తంలో సంపద చేకూరుతుంది. ఉద్యోగస్థులకు పదోన్నతులున్నాయి. సమాజంలో వీరికి హోదా పెరుగుతుంది. ఉద్యోగాలు మారాలనుకుంటున్నవారికి గొప్ప అవకాశాలు తలుపుతడతాయి. కుటుంబ సభ్యులతో కలిసి పర్యటనలకు వెళతారు. వీరిపై సమాజంలో విశ్వాసం పెరుగుతుంది. డబ్బును పొదుపుచేసి భవిష్యత్తులో మంచి రాబడి పొందడానికి ప్రణాళికలు రచించుకుంటారు.

# గజకేసరి రాజయోగంతో ఈ రాశులకు అఖండ ధనయోగం



ఈనెల 28వ తేదీన చంద్రుడు వృషభరాశి నుంచి మిథునరాశిలోకి ప్రవేశించాడు. అదే సమయానికి బృహస్పతి కూడా అదే రాశిలోకి సంచారం చేస్తాడు. ఇలా ఈ రెండు గ్రహాలు కలవడంవల్ల శక్తివంతమైన గజకేసరి రాజయోగం ఏర్పడింది. కొన్ని రాశులవారికి ఈ యోగం అదృష్టాన్ని మోసుకొస్తోంది. లక్ష్మీదేవి అనుగ్రహం వల్ల కోటీశ్వరులవుతారు. ఆర్థిక ఇబ్బందులన్నీ తొలగిపోతాయి. మొత్తం ద్వాదశ రాశులపై ప్రభావం ఉంటున్నప్పటికీ అత్యధిక ప్రభావానికి గురయ్యే మూడు రాశుల వివరాలను తెలుసుకుందాం.
సింహ రాశిగజకేసరి రాజయోగంతో ఈ రాశివారికి విపరీతమైన లాభాలున్నాయి. వివాహం కానివారికి వివాహం కుదురుతుంది. దాంపత్య జీవితంలో ఉన్న చిన్న చిన్న మనస్పర్థలు తొలగిపోయి భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగా ఉంటారు. జీవితంలో విజయాలను సాధిస్తారు. వ్యాపారస్తులు భారీ ఆర్డర్లు అందుకుంటారు. డబ్బును, వ్యాపారాన్ని ఇతర ప్రాంతాలకు మళ్లిస్తారు.ఈ రాశివారికి ఊహించని రీతిలో ఆర్థిక లాభం కలుగుతుంది. ఆకస్మిక ధనలాభం ఉంది. సంపాదన పెరిగి డబ్బును పొదుపు చేస్తారు. ఇతర వ్యాపారాల్లోకి పెట్టుబడి పెడతారు. ఉద్యోగంలో ఊహించని మార్పులు చోటుచేసు కుంటాయి. పిల్లల నుంచి శుభవార్తలను అందుకుంటారు. పొదుపు చేసే విషయంలో పెద్దల సలహా తీసుకోవాలి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి.మిథున రాశి
గజకేసరి రాజయోగం వీరికి అదృష్టాన్ని మోసుకొస్తోంది. అన్నివిధాలుగా వీరికి అనేక లాభాలు కలుగుతాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు విజయాలను అందుకుంటారు. సమాజంలో హోదా పెరుగుతుంది. కీర్తి ప్రతిష్టలతోపాటు గౌరవ మర్యాదలు కూడా కలుగుతాయి. గతం నుంచి వెంటాడుతున్న కష్టాలన్నీ తొలగిపోతాయి. శుభవార్తలను అందుకుంటారు. అందరిపై నమ్మకాన్ని పెంచుకుంటారు.

# ఆ ఎఫ్డీ పథకాల్లో వడ్డీ ఎంతో స్పెషల్ ది బెస్ట్ బ్యాంకులు ఇవే



స్పెషల్ ఎఫ్డీ స్కీమ్ అనేది వాస్తవానికి పరిమిత కాలానికి ప్రారంభించబడిన ఫిక్స్డ్ డిపాజిట్ పథకం. దీని కాలపరిమితి కూడా ప్రత్యేకంగా ఉంటుంది. 444 రోజులు, 400 రోజులు లేదా 300 రోజుల వ్యవధితో ఈ పథకాలను బ్యాంకులు అందిస్తాయి. సాధారణంగా బ్యాంకులు అందించే ఎఫ్డీ వడ్డీ రేట్ల కంటే ఈ స్కీమ్స్లో వడ్డీ రేట్లు అధికంగా ఉంటాయి. ఈ స్కీమ్ పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. కాబట్టి త్వరిత నిర?యం తీసుకోవడం ద్వారా పెట్టుబడి పెట్టడానికి ఒక అవకాశమని నిపుణులు చెబుతున్నాయి. అలాగే తక్కువ రిస్క్ పెట్టుబడి ఎంపికగా స్పెషల్ ఎఫ్డీ స్కీమ్స్ ఉంటాయి. సీనియర్ సిటిజన్లు, సూపర్ సీనియర్ సిటిజన్లు అదనపు వడ్డీ రేటు ప్రయోజనాన్ని పొందవచ్చు. స్పెషల్ ఎఫ్డీ స్కీమ్ అందించే బ్యాంకుల గురించి ఓ సారి తెలుసుకుందాం.
ఎస్బీఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన అమృత్ వృష్టి యోజన కింద 444 రోజుల వ్యవధితో స్పెషల్ ఎఫ్డీ స్కీమ్ను అందుబాటులో ఉంది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 6.85 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.35 శాతం వడ్డీ ఇస్తున్నారు. అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.45 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ నూతన వడ్డీ రేట్లు మే 16, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. కెనరా బ్యాంక్ కెనరా బ్యాంక్ రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు 444 రోజుల ఎఫ్డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.75 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ రేట్లు ఏప్రిల్ 10, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.బ్యాంక్ ఆఫ్ బరోడా స్క్వేర్ డ్రైవ్ డిపాజిట్ పథకం కింద 444 రోజుల ఎఫ్డీ స్కీమ్ అందుబాటులో ఉంచింది. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.10 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నారు. సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.70 శాతం వడ్డీ ఇస్తున్నారు. ఈ సవరించిన రేట్లు మే 5, 2025 నుంచి అమల్లోకి వచ్చాయి.
ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్నకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్డీ స్కీమ్ ఐఎన్డీ సెక్యూర్ 444 రోజులకు అందుబాటులో ఉంచారు. ఈ స్కీమ్ కింద సాధారణ పౌరులకు సంవత్సరానికి 7.15 శాతం, సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.65 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు సంవత్సరానికి 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు.

# బంగారం నిల్వలను పెంచిన ఆర్బీఐ 57 టన్నుల గోల్డ్ కొనుగోలు.. మొత్తం ఎంతో తెలుసా




2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ రికార్డు స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్బీఐ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2025 నాటికి మొత్తం 879.58 మెట్రిక్ టన్నుల బంగారం ఉంది. ఇది ఒక సంవత్సరం క్రితం 822.10 మెట్రిక్ టన్నులు. అంటే, 57.48 మెట్రిక్ టన్నుల పెరుగుదల ఉంది. లో ఆర్బీఐ తన బంగారు నిల్వలను పెంచడమే కాకుండా ప్రపంచ స్థాయిలో భారతదేశ ఆర్థిక బలాన్ని కూడా బలోపేతం చేసింది.బంగారం నిల్వ విలువ 57.12 శాతం పెరిగింది:నివేదిక ప్రకారం, మార్చి 31, 2024 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం విలువ రూ. 2,74,714.27 కోట్లు. ఇది మార్చి 31, 2025 నాటికి రూ.4,31,624.80 కోట్లకు పెరిగింది. అంటే 57.12 శాతం పెరుగుదల ఉంది. ఈ పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది 57.48 మెట్రిక్ టన్నుల అదనపు బంగారం కొనుగోలు, రెండవది అంతర్జాతీయ బంగారం ధరల పెరుగుదల. అలాగే డాలర్తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడం.బ్యాంకింగ్, ఇష్యూ విభాగంలో బంగారం పంపిణీ:మార్చి 31, 2025 నాటికి బ్యాంకింగ్ శాఖ వద్ద మొత్తం 568.20 మెట్రిక్ టన్నుల బం గారం ఉంది. గత సంవత్సరం ఇది 514.07 మెట్రిక్ టన్నులు. 2024లో 308.03 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఇష్యూ విభా గంలో మార్చి 31, 2025 నాటికి ఉంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సామాజిక ఉద్యమంలా వన మహోత్సవాన్ని నిర్వహిద్దాం

**-పచ్చని తోరణంలా తెలంగాణ వికసించాలి**
**-వేముల మహేందర్ గౌడ్ పిలుపు**



**మొగుళ్ళ పల్లి మే29** జూన్ మొదటి వారం నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటి అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు అటవీ, పర్యావరణ, దేవాదా య ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పకడ్బం దీ కార్యాచరణ రూపొందించారని, అందులో భాగం గానే గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లై..సా మాజిక ఉద్యమంలా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేసి..పచ్చని తోరణంలా తెలంగాణ వికసిం చేలా కృషి చేద్దామని బీసీ సంక్షేమ సంఘం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొక్కలే మనిషికి జీవనాధారమని, అలాంటి మొక్కలను నాటి..రేపటి తరానికి భవిష్యత్తును అందించే క్రమంలో మంత్రి కొండా సురేఖ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. నేడు కాలుష్యం అధికమై ఓజోన్ పొర రంధ్రం పడడంతో తెలంగాణలో విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు ఒక యజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి..కాలుష్యనివారణకు కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు.

# ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

**ఎమ్మెల్యే కు టి.ఎస్.జే.యూ వినతి.**



**భూపాలపల్లి మే 29** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా:కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటా యించి,భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలం గాణ స్టేట్ జర్నలిస్ట్ యూని యన్ (ఎన్.యూ.జే.ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధానకార్యదర్శి దొమ్మటి రవిలు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టి.ఎస్.జే.యూ నేతలు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పాటు నుండి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా, విద్యార్థి,కార్మిక,కర్షకులు,వివిధ యూనియన్లు, బాధిత ప్రజలు మీడియా ద్వార తమ సమస్యలు తెలియజేయుటకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడిందని,దీంతో చెట్లకింద ప్రెస్ మీట్ లు నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ కు స్థలం,భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరగా వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవిందర్,మహమ్మద్ వలి,సంయుక్త కార్యదర్శి కడపాక రవి,తాళ్ల పెల్లి సమ్మయ్య,రడపాక రమేష్,రాచర్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు




**ములుగు ప్రతినిధి మే 29** ములుగు జిల్లాల్లో వెంకటాపురం మండలంలో నల్లగుంట గ్రామ రైతుల దయనీయ పరిస్థితి మాత్రమే కాదు దాదాపు జిల్లా మొత్తం ఇదే దుస్థితి.సరైన సమయం లో లారీలు రాక కొనుగోలు కేంద్రా ల్లో సంచులు ఇవ్వక మ్యాచర్ పేరుతో సమ యం వృధా చేస్తూ మిల్లులకు తరలించా లంటే 6 నుంచి 8 కిలోలు చొప్పున వడ్లను కటింగ్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మంత్రి సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతుల బతుకులు కాపాడాలని ము డిస్టిక్ కలెక్టర్ ను కోరుతు న్నాం వరి ధాన్యం కొనుగోలులో విఫలమైనందుకు రైతన్నకు క్షమాపణ చెప్పి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతన్న బతుకుకు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము...

# రామప్ప దేవాలయం ను సందర్శించిన మాల్దీవులకు చెందిన అడిట్ అఫిషియల్స్





**ములుగు ప్రతినిధి మే 29** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మాల్దీవులకు చెందిన అడిట్ అఫిషియల్స్ సందర్శించారు. ఎన్ ఐ ఆర్ డి హైదరాబాద్ లో శిక్షణ పోందుతున్న శిక్షణ లో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించగా వారికి ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప సరస్సు ను సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎన్ ఐ ఆర్ డి ట్రైనింగ్ మేనేజర్ లు శిరిష , అరుణ్ రాజు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్సల్టెంట్ లు ఉపేందర్, రాజేందర్, వరంగల్ డిఆర్డిఏ అదికారి సురేష్, ఎన్ ఐ ఆర్ డి శేఖర్, తదితరులు ఉన్నారు

# తాటి చెట్లను జేసీబీతో తొలగించిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**-తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్**

**మొగుళ్ళ పల్లి మే 29** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన బోయిని అనిల్ కుమార్, బోయిని శ్రీకాంత్ అనే వ్యక్తులు జేసీబీ సహాయంతో తాటివనం చెట్లను తొలగించారని, ఈ దుండగులపై సంబంధిత శాఖ అధికారులు క్రిమినల్ కేసులో నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన తన చరవాణితో విలేకరు లతో మాట్లాడారు. గురువారం రోజున కొర్కిశాల గ్రామానికి చెందిన పై వ్యక్తులు తమ భూమి ఒడ్డుకు..అసైన్మెంట్ భూమిలో ఉన్న తాటివనం చెట్లను జేసీబీతో తొలగించి గౌడ కులస్తుల ఉపాధిని దెబ్బ తీశారని, గీతా వృత్తినే నమ్ముకుని జీవనాధారం కొనసాగిస్తున్న గౌడ కులస్తుల ఉపాధిపై దెబ్బతీసిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన అధికారులను కోరారు.

దరఖాస్తు ఇవ్వండి
-ఇంక్వైర్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
-ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్



కాగా తాటి వనం చెట్లను నరికిన విషయాన్ని జై గౌడ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్ తో



ఫోన్ ద్వారా విషయం తెలుపగా..దరఖాస్తు ఇవ్వండి..ఎంక్వైరీ చేసి తాటి వనం చెట్లను నరికిన బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి వివరణ

అసైన్డ్ భూమిలో ఉన్న తాటి వనం చెట్లను జేసీబీతో తొలగించిన విషయాన్ని మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా..విచారణ చేపడతామని తెలిపారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో రహస్యం ఎందుకో..?

**-లబ్ధిదారుల జాబితాను అధికారులను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటో..?**
**-ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు ఉన్నాయా?**
**-కాంగ్రెస్ నాయకులతో ఇంద్రమ్మ కమిటీ ఎంపికలతోనే అర్హులకు అన్యాయం జరుగుతుందా?**
**-అధికారులు ఎవరికి జవాబు దారితనం..ప్రజలకా..? కాంగ్రెస్ పార్టీ నాయకులకా?**

**భూపాల పల్లి మే 29** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికను అధికారులు అత్యంత గోప్యంగా.. రహస్యంగా ఉంచడానికి కారణాలు ఏమిటని, ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను అడిగితే ఇవ్వమనడంలో ఆంతర్యం ఏమిటని నియోజకవర్గంలోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ గృహాల ఎంపికలో ఏమైనా అవకతవకలున్నాయా..? లేకుంటే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను ప్రజలకు చూపించకుండా రహస్యంగా సర్వేలను చేపట్టి..అనర్హులకు ఇంది రమ్మ ఇండ్లను కేటాయించేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుట్రలు పన్ని..అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారా..? అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గోరికొత్తపల్లి, గణపురం, శాయంపేట, భూపాలపల్లిలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల ఇష్టానుసారంగా ఇండ్ల కేటాయింపులు జరుగుతున్నాయని, దీంతో అనర్హులైన ఇందిరమ్మ గృహాల కమిటీ లబ్ధిదారుల జాబితాను బయట పెడితే ప్రజలు తిరగబడి మమ్మల్ని గ్రామాలలో తిరగనివ్వరని అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలియ వచ్చింది. అయినప్పటికీ ప్రజల ఒత్తిడికి అధికారులు తలొగ్గి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను బయటపెడితే అధికార పార్టీ నాయకులు దానివల్ల వచ్చే పరిణామాలకు బాధ్యులను చేస్తూ..సస్పెండ్ చేస్తారని అధికారులు భయపడుతున్నట్లు సమాచారం. అందుకే అధికారులు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల జాబితాను బయట పెట్టలేకపోతున్నామని కొందరు అధికారులు మీడియాకు తెలిపారు. అయితే అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాల్సింది పోయి..రాజకీయపరుల గుప్పిట్లో ఉంటే నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ఎలా న్యాయం జరుగుతుందని మేధావులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరుగుతుందని, ఇందులో ఎలాంటి పైరవీలకు తాగుండదని చెప్పిన మాటలు బూటకమని తేలాయని, ఇప్పటికైనా ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలు నిర్వహించి వారి పేర్లను ప్రకటించాలని, లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు ఎగురవేసి, అర్హులైన లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సామాన్యులకు భారంగా ప్రైవేట్ విద్య

**ములుగు ప్రతినిధి మే 29** సామాన్య జనాలకు ప్రైవేటు విద్య భారంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మరో పక్షం రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఇప్పటినుంచే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో హడావిడి చేస్తున్నాయి. ఓవైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా..ప్రైవేట్ స్కూళ్లలో మాత్రం అడ్మిషన్ల ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బడిబాట కార్యక్రమం ప్రారంభించే లోపే వీలైనంత ఎక్కువగా అడ్మిషన్లు సేకరించాలనే లక్ష్యంతో ప్రైవేట్ యజమాన్యాలు ఉన్నాయి. గురుకుల సీటు గ్యారంటీ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నమ్మబల్కుతూ అడ్మిషన్ పొందుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుంటూ..వారి రక్త మాంసాలను తినే రాక్షసుల్లగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని, ఐదవ తరగతిలో గురుకుల సీటు వస్తే ఆ విద్యార్థి తల్లిదండ్రులు లక్షల్లో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలకు మొక్కుబడి చెల్లించాల్సిందే..ఇక ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, స్కూల్ ఫీజు, అలాగే పాఠశాలలో స్కూల్ షూస్, సాక్షులు, టై, బెల్టు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ మొదలుకొని ప్రతి ఒక్కటి ఆ పాఠశాల ల్లోనే తీసుకోవాలనే నిబంధనతో విద్యార్థుల తల్లిదండ్రులు విపరీతంగా నష్టపోతున్నారని, ముఖ్యంగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయాలనే ప్రభుత్వ నిబంధనలను సైతం పక్కకు పెట్టి, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతూ.. కనీసం మూత్రశాలలు, మరుగుదొడ్లు లేని సంఘటనలు మొగుళ్ల పల్లి మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో కొనసాగుతు న్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆర్.టి.ఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ స్కూల్లో వ్యానులు ఫిట్నెస్ కలిగి ఉండాలని, డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కలిగి ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటినన్నింటిని తుంగలో తొక్కి..తుక్కు పట్టిన వ్యాన్ల లో విద్యార్థులను స్కూలుకు తీసుకెళుతున్న వైనం మొగుళ్లపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో చోటు చేసుకుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించిన ప్పుడే తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే పాఠశాలలో బుక్ సెంటర్లను మరిపించే విధంగా వ్యవహరిస్తున్న పాఠశాలల లైసె న్సులను రద్దు చేయాలని,పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే వరకు ఒక ఫీజు..అడ్మిషన్ పొందిన తర్వాత మరో ఫీజు నిబం ధనతో లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్న పాఠశాలల యజమా న్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఐకెపి సెంటర్ నిర్వాహకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

**-వడ్ల కొనుగోలు కేంద్రంలోని మహిళా సంఘాల నిర్వాహకులపై ఇంత దిగజారుడు రాజకీయమా..?**
**-బేషరత్ గా క్షమాపణ చెప్పాలని గ్రామైక్య మహిళా సంఘాల డిమాండ్**

**ములుగు ప్రతినిధి మే 29** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో ఐకెపి సెంటర్ నిర్వహిస్తున్న గ్రామైక్య మహిళా సంఘాల సభ్యులపై బీఆర్ఎస్ నాయకుడు ముడిగే రాజ్ కుమార్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, వడ్ల కొనుగోలు కేంద్రంలోని మహిళా సంఘాల నిర్వాహక్కులపై ఇంత దిగజారుడు రాజకీయం చేయడం తగదని, బీఆర్ఎస్ నాయకుడు ముడిగే రాజు కుమార్ బేషరత్ గా వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహించే మహిళా సంఘం సభ్యులకు క్షమాపణ చెప్పాలని గ్రామైక్య మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకరులతో



మాట్లాడారు. వడ్ల కొనుగోలు విషయంలో ముడిగే రాజుకుమార్ తన వ్యక్తిగత విషయాన్ని రైతులపై రుద్ది రాజకీయ పబ్బం గడుపు కోవాలని చూస్తున్నాడన్నారు. రైతుల వడ్ల కొనుగోలు విషయంలో తప్పుడు ఆరోపణలు చేసిన ముడిగే రాజు కుమర్ బహిరంగ విచారణకు రావాలని డిమాండ్ చేశారు.పార్టీలకతీతంగా రైతు లకు మేలు చేసే విషయంలో మహిళలు ముందుంటారన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ నాయకుల వద్దను మాత్రమే కొంటున్నారని అనడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో ఎలక్షన్ల వరకే పార్టీలు ఉంటాయని, తర్వాత గ్రామ అభివృద్ధి కోసమే పార్టీలకతీతంగా అందరం కలిసికట్టుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముడిగే రాజుకుమార్ లాంటి చీడ పురుగుల వల్ల గ్రామంలో భేదాభిప్రాయాలు ఏర్పడి, గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఒకవైపు వర్షంతో రైతులు నష్టపోతున్న తరుణంలో..తాము రైతులతో స్వయంగా మిల్లర్లతో మాట్లాడించి వడ్ల కొనుగోలు సెంటర్ల నుంచి వడ్లను పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కారు పోతుల వకుళాదేవి, కార్యదర్శి తండ శారద, బుక్ కీపర్ గుండ్ల రమేష్, రైతులు చక్రపాణి, తండ శ్రీను, హట్కర్ దేవేందర్, చెవుల ఓదెలు, మూడెం సాంబయ్య, మేక సాంబయ్య, తోట సాంబయ్య తదితరులు ఉన్నారు.

# రవీందర్ సార్ మరణం టిటియు సంఘానికి తీరని లోటు

**ఆయన అకాల మరణం చాలా బాధాకరం రవీందర్ సార్**
**కుటుంబానికి మా సంఘం ఎప్పటికీ అండగా ఉంటుంది**
**టి టి యు రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి**
**ఘనంగా సంతాప సభ,**
**అధికారులు,నాయకులు, అదివాసులు,బంధువులు,గ్రామస్తుల ప్రగాఢ సంతాపం**







**కన్నాయిగూడెం ఏటూరు నాగారం మే 29** :రవీందర్ సార్ మరణం తెలంగాణ టీచర్ యూనియన్ కి తీరని లోటని తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి అన్నారు.ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, దశదినకర్మ సందర్భంగా టీటీయు ఆధ్వర్యంలో గురువారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభ స్వాగతం ఉపన్యాస్కులుగా కలం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సదానందం పాల్గొనగా, సభాధ్యక్షులుగా టిటియు ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా టిటియు రాష్ట్ర అధ్యక్షులు మణిపాల్ రెడ్డి హాజరై, రవీందర్ సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు.కన్నాయిగూడెంమండలానికి చెందిన రవీందర్ చింతగూడెం ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహి స్తున్నారు. అతను విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, గ్రామీణ ప్రాంతంలో ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. నిరుపేద పిల్లల చదువులకోసం సాయంతో పాటు,సామాజిక కార్యక్రమాలలో,విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన శ్రమించారన్నారు. ఆయన కుటుంబానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ ఎప్పటికీ అండగా ఉంటున్నారు. ఈ సందర్భంగా అధికారులు,ఆదివాసులు, నాయకులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ డబ్ల్యూటీయు జాతీయ కన్వీనర్ పొదెం కృష్ణ ప్రసాద్,పొలం ఆదర్శన్ రెడ్డి, గొంది బిక్షపతి,నరసింహస్వామి,కోటయ్య, కృష్ణమూర్తి,రమేష్,పళ్ళ బుచ్చయ్య,పొదెం బాబు, అలం ప్రభాకర్,సురేందర్,రాంబాబు, అమిరిశెట్టి సారంగపాణి, ఆర్ ఎన్ స్వామి,సదానందం,రామారావు, రాజమౌళి, పర్వతాల బిక్షపతి,వీరభద్రం,రౌతురాజు,రాజేంద్రాచారి,రాజశేఖర్ వంకుడోతు రాంబాబు నాయుడుతదితరులు పాల్గొన్నారు.

# విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

**• మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్**



టీమ్ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్‌కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్‌తో జరిగిన సంభాషణను రివీల్ చేశాడు. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు.'నేను విరాట్‌ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు.అలాగే టీమ్ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకుండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రాకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.

# ధోనీ సరైన మూడ్‌లో లేకపోతే మాట్లాడడానికి ఆలోచిస్తా...

**• ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు**

చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్ ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. పేలవ ప్రదర్శనతో ఆ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. లీగ్ మధ్యలో లెజెండరీ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ జట్టు పగ్గాలు చేపట్టినా, చెన్నై ఆటతీరు మారలేదు. ఈ క్రమంలో ధోనీ నాయకత్వంపై ఆ జట్టు స్టార్ ఆల్?రౌండర్ రవీంద్ర జడేజా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రీసెంట్?గా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్? పాడ్?కాస్ట్?లో మాట్లాడిన జడ్డూ, ధోనీని తొలిసారి కలిసిన సందర్భం, అతడి కెప్టెన్సీ గురించి కొన్ని విషయాలు షేర్ చేసుకున్నాడు.'ధోనీని నేను 2005లో తొలిసారి చెన్నైలో కలిశాను. అప్పుడు ఛాలెంజర్స్ ట్రోఫీ జరుగుతుంది. అప్పుడు నేను ఫ్లైట్?లో ముంబయి నుంచి వస్తున్నాను. అదే విమానంలో ధోనీ కూడా ఉన్నాడు. అయితే నాది ఎకానమీ క్లాస్, తనది బిజినెస్ క్లాస్. అయితే ధోనీ ఈ విమానంలో ఉన్నాడంటూ అక్కడ అందరూ మాట్లాడుకున్నారు. కానీ నేను అతడిని కలవడానికి సంకోచించాను. ఇప్పటికీ ధోనీ సరైన మూడ్?లో లేకపోతే నేను తనతో మాట్లాడడానికి ఆలోచిస్తాను. అతడు ఏమీ అనడు. కానీ, తాను మాట్లాడే మూడ్?లో లేడని ధోనీ ముఖం చూస్తే తెలిసిపోతుంది'అని జడేజా చెప్పుకొచ్చాడు. అలాగే ధోనీని తొలిసారి కలిసినప్పుడు ఏం జరిగిందో



కూడా జడేజా వివరంగా చెప్పాడు. అప్పుడు ధోనీ ఫోన్ పోయిందట. అలా జరగడం వల్ల ధోనీ నుంచి తాను తప్పించుకున్నానని అన్నాడు. 'విమానంలో ధోనీని చూసినప్పుడు, నేను చిన్నవాడిని. అప్పుడు అతడు పొడవైన జుట్టుతో ఉన్నాడు. ఇక ఎయిర్?పోర్ట్?లో దిగాక, మేమంతా ధోనీతో కలిసి హోటల్‌కు వెళ్లాలని మా మేనేజర్ చెప్పాడు. అంతే నాకు కాస్త బెరుకుగా అనిపించింది. నేను ధోనీతో ఎలా వెళ్లాలి అనుకున్నా. ఎంతైనా అతడు ధోనీ అని చాలా ఆలోచించా"కానీ, అదృష్టవశాత్తూ అప్పుడే ధోనీ తన ఫోన్‌ను పారేసుకున్నాడు. దాని కోసం అతడు అక్కడే వెయిట్ చేస్తున్నాడు. అతడిని తప్పించుకొని అక్కడి నుంచి వెళ్లిపోవడానికి ఇదే కరెక్ట్ టైమ్ అని అనుకున్నా. మరి ఆ సమయంలో నేను ధోనీతో ఏం మాట్లాడాలి? అని ఆలోచించేవాణ్ని' అని జడేజా తొలిసారి ధోనీని కలిసిన సందర్భంగా గురించి చెప్పాడు.నీ తన పర్సనల్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. అతడు పర్సనల్ రికార్డ్స్ కోసం కాదు, జట్టు కోసమే ఆడుతాడు. 'ధోనీ పర్సనర్ రికార్డ్స్ గురించి మాట్లాడడం నేనెప్పుడూ వినలేదు. తను సెంచరీ, హాఫ్ సెంచరీల గురించి అస్సలు ఆలోచించడు. ఎల్లప్పుడూ జట్టులోని 10 మంది గురించే ఆలోచిస్తాడు' అని జడ్డూ పేర్కొన్నాడు.కాగా, ధోనీ- జడేజా అటు టీమ్ఇండియా, ఇటు ఐపీఎల్?లో చాలా ఏళ్లపాటు కలిసి ఆడారు. ధోనీ కెప్టెన్సీలో జడేజా టీమ్ఇండియాతో పాటు, చెన్నై జట్టు డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో చెన్నై ఐదుసార్లు ఛాంపియన్?గా నిలిచింది. కానీ, ఈసారి పేలవ ప్రదర్శన వల్ల లీగ్ దశలోనే నిష్క్రమించింది.

# బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే బౌలింగ్ ఎంచుకున్నా

**• ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్**



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హాజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు.తుది జట్లు:పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్ఆర్‌సీబీ: విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

# ఏంచేసినా పంజాబ్‌ని మాత్రం ఓడించలేరు!

**- మాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు**

ముఖ్యమైన క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడేందుకు సిద్ధంగా ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టు, 11 సంవత్సరాల తర్వాత తొలిసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతోంది. ఈ భారీ పోరుకు ముందు పంజాబ్ కింగ్స్ విజయంపై చాలా మంది విశ్లేషకులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, ప్రముఖ క్రికెట్ కామెంటేటర్, ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మాథ్యూ హేడెన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టు ప్రస్తుతం అత్యుత్తమ సమన్వయంతో ఆడుతోందని, వారి బ్యాటింగ్, బౌలింగ్ లైనప్స్ రెండూ సమతుల్యంగా ఉండటమే విజయాలకు కారణమని హేడెన్ అభిప్రాయపడ్డాడు. హేడెన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ టైమ్స్ ఆఫ్ ఇండియాకు రాసిన కాలమ్‌లో, పంజాబ్ జట్టు ఇప్పుడు ఉత్సాహంతో కాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో క్వాలిఫయర్ మ్యాచ్‌కు అడుగుపెడుతోందని పేర్కొన్నాడు. ముఖ్యంగా ఢిల్లీపై పొందిన గెలుపు, పంజాబ్ సీజన్‌లోని మిగిలిన జట్లతో పోలిస్తే అత్యుత్తమ ప్రదర్శన చూపించిందని హేడెన్ స్పష్టం చేశాడు. "వారి ఓపెనర్లు చాలా ప్రభావవంతంగా ఆడుతున్నారు, బౌలింగ్ యూనిట్ ఫామ్‌లో ఉంది, జట్టు మొత్తం సమర్థవంతంగా ముందుకెళ్తోంది" అంటూ హేడెన్ ప్రశంసలు కురిపించాడు. పంజాబ్‌ను వెనక్కి నెట్టడం నిజంగా చాలా కష్టమని ఆయన అభిప్రాయపడ్డాడు.ఇక శ్రేయస్ అయ్యర్ నాయకత్వాన్ని కూడా హేడెన్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. "శ్రేయస్ జట్టుతో గొప్ప సమన్వయం కలిగి ఉన్నాడు. యువ ఆటగాళ్లను చక్కగా నిర్వహిస్తున్నాడు. అతని నాయకత్వంలో జట్టు మంచి నిర్ణయాలు తీసుకుంటోంది" అని ఆయన అన్నాడు. పంజాబ్ జట్టులోని ఆటగాళ్లు వ్యక్తిగతంగా కూడా అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని హేడెన్ అభిప్రాయపడ్డాడు.



# ఎస్ఆర్‌హెచ్ నుంచి 5గురు ఔట్..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %ా=ు% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి.తీష్ కుమార్ రెడ్డిని రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది.బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 2025 సీజన్‌లో 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. కాబట్టి, సన్‌రైజర్స్ హైదరాబాద్ అతని స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించే అవకాశం ఉంది.

# శ్రేయస్‌కు తీవ్ర అన్యాయం

**• మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్**

ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన భారత జట్టుపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కొంతమంది ప్లేయర్లను ఎంపిక చేయకపోవడం, సర్ప్రైజింగ్ గా మరికొంతమందిని ఎంపిక చేయడం విచిత్రంగా ఉంది. అసలు ఆటగాళ్లను ఇంత ముఖ్యమైన పర్యటనకు ఏ బేస్ పై ఎంపిక చేశారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అటు దేశవాళీల్లోనూ, ఇటు వన్డేల్లో, ఐపీఎల్లో చక్కగా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్ ను పక్కన పెట్టడంపై మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యకత్ం చేశాడు. అన్ని ఫార్మాట్లలో శ్రేయస్ బాగా ఆడుతున్నాడని, అలాంటి ఆటగాడిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాడు. ఇక ఏ గణాంకాలు తీసుకుని శ్రేయస్ ను పక్కన పెట్టారని అడుగుతున్నాడు. అదే సమయంలో జట్టులోకి నూతనంగా ఎంపికైన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ పై చర్చను లేవనెత్తాడు. నిజానికి సుదర్శన్ చాలా మంచి ఆటగాడని, ఐపీఎల్లో సత్తా చాటి ఆరెంజ్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడని కైఫ్ గుర్తు చేశాడు. కేవలం ఐపీఎల్ ప్రదర్శననే ఇంగ్లాండ్ టూరుకు గీటురాయిగా తీసుకోవద్దని, అతని రెడ్ బాల్ ఫార్మాట్ ప్రదర్శనను కూడా చూడాలని హితవు పలికాడు. ఒకవేళ ఐపీఎల్ ప్రదర్శనే గీటురాయి అనుకుంటే శ్రేయస్ కూడా బాగా రాణించాడని, అటు పంజాబ్ కెప్టెన్ గా వ్యవహరించి, 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్ కు తీసుకొచ్చిన విషయాన్ని స్పష్టం చేశాడు. అసలు సెలెక్టర్లు ఏ బేసిస్ పై ఆటగాళ్లను ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు ద్వంద్వ వైఖరితో నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టాడు.ఇక 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కు క్వాలిఫై అవడంపై పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయస్ ఆనందం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్ తనకు కావాల్సినంత ఫ్రీడమ్ ఇవ్వడంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నాడు. నిర్ణ యాలను సొంతంగా తీసుకునే స్వేచ్ఛను ఇచ్చాడని, దీంతో తను చాలా ఫ్రీగా పని చేశానని పేర్కొన్నాడు. మరోవైపు ఈ సీజన్ లో అదరగొట్టిన పంజాబ్.. 9 విజయాలతో ఓవరాల్ గా 19 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ లో నిలిచింది. దీంతో క్వాలిఫయర్ 1కు అర్హత సాధించింది. గురువారం జరిగే క్వాలిఫయర్ 1లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్ చేరగా.. మరో జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది. ఇక ఎలిమినేటర్ మ్యాచ్ లో భాగంగా ఈనెల 30న ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా, గెలిచిన జట్టు క్వాలిఫయర్ 2 ఆడుతుంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily





# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

**• ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు.పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

## గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

**- అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు**




తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్‌లు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ- కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ- కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.




## మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**• నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెఫరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బద్దది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్.. అతనికి పోలీసుల నోటీసులు..!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్స్ కీలక పాత్రలలో నటిస్తుండడంతో మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయగా, ఎం.మోహన్ బాబు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే రీసెంట్‌గా 'కన్నప్ప' చిత్రానికి సంబంధించి పలు కీలక సన్నివేశాలు ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయినట్లు చిత్రబృందం గుర్తించింది.దాంతో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పైన కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తాజాగా ఈ కేసులో కీలకమైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజులలో దర్యాప్తు అధికారి ఎదుట ఆధారాలతో విచారణకి హాజరు కావాలని పేర్కొన్నారు.మరోవైపు షూటింగ్ జరిగిన ప్రదేశంలో పనిచేసిన సిబ్బందితో పాటు, కీలక వ్యక్తుల నుండి కూడా పూర్తి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే భారీ బడ్జెట్ చిత్రానికి సంబంధించిన ఫుటేజ్ ఎలా ఇలా మిస్సవుతుంది? యూనిట్ భద్రతపై ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోలేదా? అనే ప్రశ్నలు అందరి మదిలో మెదులుతున్నాయి. కాశీ, కాళహస్తి వంటి పవిత్ర క్షేత్రాల్లో షూటింగ్ జరిపిన ఈ సినిమాకు భక్తి, శ్రద్ధతో కూడిన గుణగణాలున్నాయి. అలాంటి ప్రాజెక్ట్‌కు ఈ విఘాతం కలిగినందుకు విష్ణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్ పబ్లిసిటీగా మారినా, చిత్ర యూనిట్‌ని మాత్రం తీవ్రంగా కలిచి వేస్తుందిద.

## రామాయణం యాక్షన్ సీన్స్

**• హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**





భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.

# హోంబలే ఫిలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

**- అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**

కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పుబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్




ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది.



## మౌనికతో పెళ్లి తర్వాత నన్ను ఫస్ట్ సపోర్ట్ చేసింది పవన్ అన్ననే: మనోజ్ కామెంట్స్

చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అనేక ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంటున్నారు. మంచు మనోజ్ పర్సనల్ లైఫ్ చూస్తే ముందుగా ఆయన ప్రణతిను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఆమెకి విడాకులు ఇచ్చి భూమా నాగిరెడ్డి కుమార్తె మౌనికని వివాహం చేసుకున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861